جاليات الزلفي

# كنوز الصلاة
# నమాజు నిధులు

## ముందు మాట

అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్, వస్సలాతు వస్సలాము అలా అఫ్ జలిల్ ముర్ సలీన్, అమ్మా బాద్:

నిశ్చయంగా నమాజు ఇస్లాం మూల స్తంభాలలో రెండవది. అది ముస్లిం మరియు కాఫిర్ (సత్య తిరస్కారి)ల మధ్య వ్యత్యాస చిహ్నం. అల్లాహ్ ఇలా ఆదేశించాడు:

﴿ وَأَقِيمُواْ ٱلصَّلَوٰةَ وَلَا تَكُونُواْ مِنَ ٱلۡمُشۡرِكِينَ ﴿٣١﴾ ﴾ (الروم 31)

**{నమాజును స్థాపించండి. ముష్రికులలో కలసిపోకండి}**". (రూం 30: 31).

عَنْ بُرَيْدَةَ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (**الْعَهْدُ الَّذِي بَيْنَنَا وَبَيْنَهُمْ الصَّلَاةُ فَمَنْ تَرَكَهَا فَقَدْ كَفَرَ**)

బురైద ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త ﷺ ఇలా ఉపదేశించారు: **"మనకి వారికి మధ్య ఉన్న ఒడంబడిక నమాజు విషయంలోనే, దాన్ని వదలినవారు అవిశ్వాసానికి పాల్పడినట్లే"**. (అహ్మద్ 5/346, తిర్మిజి 2621).

దానిని కాపాడే మనిషి తన ధర్మాన్ని కాపాడగలడు.

عَنْ نَافِعٍ مَوْلَى عَبْدِ الله بْنِ عُمَرَ أَنَّ عُمَرَ بْنَ الْخَطَّابِ ﷺ كَتَبَ إِلَى عُمَّالِهِ: (**إِنَّ أَهَمَّ أَمْرِكُمْ عِنْدِي الصَّلَاةُ فَمَنْ حَفِظَهَا وَحَافَظَ عَلَيْهَا حَفِظَ دِينَهُ وَمَنْ ضَيَّعَهَا فَهُوَ لِمَا سِوَاهَا أَضْيَعُ**)

అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ బానిస నాఫిల్ ఉల్లేఖనం ప్రకారం: ఉమర్ బిన్ ఖత్తాబ్ తన గవర్నర్లకు ఇలా వ్రాసేవారు: **"మీ సమస్త వ్యవహారాల్లో నా వద్ద అతి ముఖ్యమైనది నమాజ్. దాన్ని కాపాడి దానిపై స్థిరంగా ఉన్నవాడే తన ధర్మాన్ని కాపాడేవాడు. దాన్ని వృథా చేసేవాడు ఇతరవాటిని మరింత ఎక్కువగా వృథా చేసేవాడు"**[1].

ఇస్లాం కడియాల్లో అన్నిటికంటే చివరిగా విరిగేది ఇదే. అబూ ఉమామ ఉల్లేఖించారు ప్రవక్త ﷺ ఉపదేశించారు:

عَنْ أَبِي أُمَامَةَ الْبَاهِلِيِّ عَنْ رَسُولِ الله ﷺ قَالَ: (**لَيُنْقَضَنَّ عُرَى الْإِسْلَامِ عُرْوَةً عُرْوَةً فَكُلَّمَا انْتَقَضَتْ عُرْوَةٌ تَشَبَّثَ النَّاسُ بِالَّتِي تَلِيهَا وَأَوَّلُهُنَّ نَقْضًا الْحُكْمُ وَآخِرُهُنَّ الصَّلَاةُ**)

**"ఇస్లాం కడియాలు ఒక్కొక్కటి విరుగుతాయి. ఒక కడియం విరిగిన వెంటనే ప్రజలు దాని వెనక దాన్ని గట్టిగా పట్టుకుంటారు. అన్నిట్లోకెల్లా ముందు విరిగే కడియం "హుకుం" అయితే చివరిగా విరిగేది "నమాజ్"**[2].

ఈ హదీసు ఆధారంగానే ఇమాం అహ్మద్ 'నమాజ్ వదిలేవారు అవిశ్వాసుల'ని సిద్ధాంతీకరించారు. దీనిపై అనేక ఆధారాలున్నాయి. అందుకే 'నమాజు వదిలేవారు అవిశ్వాసానికి' పాల్పడుతున్నారన్న విషయంపై ప్రవక్త సహచరులు ఏకీభవించారు.

ముజాహిద్, హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ తో 'ప్రవక్త కాలంలో మీ వద్ద విశ్వాసం మరియు అవిశ్వాసం మధ్య వ్యత్యాస పరిచే ఆచరణ ఏముండింది'? అని ప్రశ్నించారు. "నమాజ్" అని ఆయన సమాధానమిచ్చారు[1]. "మీ వద్ద" అంటే ముస్లిముల వద్ద, వారు ప్రవక్త సహచరులు.

---

1. ముఅత్త మాలిక్ 1/5, హ.నం.: 5.
2. అహ్మద్ 5/215, తబ్రానీ కబీర్ 7486, అల్ ఇబానతుల్ కుబ్రా లిబ్ని బత్త 4, ముస్తద్రక్ హాకిం 4/92, (హాకిం దీనిని సహీ అన్నారు). తాజీము కద్రిస్సలాలి ముహమ్మద్ బిన్ నస్ర్ 407, ఇబ్ను హిబ్బాన్ 257, ఇది హసన్ హదీసు.

అబుజ్జుబైర్ ఉల్లేఖనం ప్రకారం: 'పాపాన్ని మీరు షిర్క్ అని అనేవారా?' అని ఒక వ్యక్తి హజ్రత్ జాబిర్  ను ప్రశ్నించగా నేను విన్నాను. దానికి ఆయన "లేదు" అని జవాబిచ్చారు. "మనిషి విశ్వాసం మరియు అవిశ్వాసం మధ్యలో బేధం తెలుపునదేమిటి?" అని అడగగా "నమాజు వదలడం" అని సమాధానమిచ్చారు[2]. ఇలాంటి మరో ఉల్లేఖనాన్ని అబుజ్జుబైర్ ఉల్లేఖించారు, పాపాన్ని మీరు కుఫ్ర్ (అవిశ్వాసం)గా భావించేవారా? అని హజ్రత్ జాబిర్  ను ప్రశ్నించినపుడు, "లేదు" అని జవాబిచ్చి, "మనిషి (విశ్వాసం) మరియు అవిశ్వాసంలో ఉన్న వ్యత్యాసం నమాజును విడనాడడమే" అని చెప్పారాయన[*].

ప్రవక్త సహచరులు ఇలా అనేవారని నాకు తెలిసిందని హసన్ ఉల్లేఖించారు[3]: "మనిషి (విశ్వాసం) మరియు షిర్క్ చేసి అవిశ్వాసు డయ్యే వాని మధ్య వ్యత్యాసం ఏదైనా ఉంటే, ధార్మిక పరమైన ఏ కారణం లేకుండా నమాజు విడనాడడం". దీని సనద్ (ఆధారం) ప్రామాణికమైనది. హసన్ అంటే హసన్ బస్రీ, అతను అనేక మంది సహాబాలను కలిసి వారితో హదీసులు విన్నారన్న విషయం తెలిసినదే.

عَنْ عَبْدِ اللهِ بْنِ شَقِيقٍ الْعُقَيْلِيِّ قَالَ: (كَانَ أَصْحَابُ مُحَمَّدٍ ﷺ لَا يَرَوْنَ شَيْئًا مِنْ الْأَعْمَالِ تَرْكُهُ كُفْرٌ غَيْرَ الصَّلَاةِ)

అబ్దుల్లాహ్ బిన్ షఖీఖ్ ఇలా తెలిపారు: **"మనిషి ఏదైనా ఆచరణ విడనాడితే అతను అవిశ్వాసానికి పాల్పడినట్లగునని ప్రవక్త సహచరులు భావించేవారు కాదు. కాని నమాజ్ విడనాడితే మాత్రం అవిశ్వాసానికి గురి అయినట్లని అనుకునేవారు"**. దీని సనద్ ప్రామాణికమైనది. మరో ఉల్లేఖనంలోని పదాలు ఇలా ఉన్నాయి: **"నమాజ్ తప్ప ఏదైనా ఆచరణ విడనాడితే అది అవిశ్వాసానికి పాల్పడినట్లవుతుందనే విషయం మాకు తెలియదు"**. (అంటే నమాజు విడనాడుట కుఫ్ర్ కు సమానం అని). (అస్సున్న 1378).

అయ్యూబ్  ఉల్లేఖించారు: "నమాజు విడనాడుట అవిశ్వాసం, ఇందులో ఏలాంటి భేదాభిప్రాయం లేదు". (తాజీము కద్రిస్సలా 978).

ముహమ్మద్ బిన్ నస్ర్  తన గ్రంథం తాజీము కద్రిస్సలా 990లో ఇలా పేర్కొన్నారు: ఇస్హాఖ్  చెప్పగా నేను విన్నాను: **"సమయం దాటినప్పటికీ ఏ ధార్మిక ఆటంకం లేకుండా ఉద్దేశ్యపూర్వకంగా నమాజ్ చేయనివాడు అవిశ్వాసి"** అని ప్రవక్త ﷺ ద్వారా రుజువైన విషయమే. ఇస్హాఖ్ అంటే ఇస్హాఖ్ బిన్ రాహ్వైహ్. ఇతను సహాబాల తర్వాత వచ్చినవారిలో ఏ కొందరైతే ఈ విషయంలో విభేదించారో వారిలో ఒకరు కారు. అందుకే అతని శిష్యుడు ముహమ్మద్ బిన్ నస్ర్ ఇలా చెప్పాడు: **"నమాజు విడనాడేవాడు అవిశ్వాసి (బేనమాజి కాఫిర్), అతను ధర్మ భ్రష్టుడు మరియు దానిని స్థాపించనివానితో యుద్ధం చేయాలని"** ఉల్లేఖించబడిన ప్రవక్త సూక్తులను అతను (ఇస్ హాఖ్) ఉల్లేఖించాడు. ప్రవక్త సహచరులతో కూడా ఇలాంటి విషయమే రుజువైనది. సహచరుల్లో ఏ ఒక్కరు కూడా దీనికి భిన్నఅభిప్రాయం గలవారని రుజువు లేదు. వారి తర్వాత వచ్చిన విద్వాంసుల్లో కొందరు **"బేనమాజి కాఫిర్, దాన్ని స్థాపించని వానితో యుద్ధం చేయాలని"** ప్రవక్త మరియు వారి సహచరులతో ఉల్లేఖించబడిన ఉల్లేఖనాల వేరు భావం తీసి విభేదించారు.

అబ్దుల్లాహ్ "సున్న"లో, ఇబ్ను నస్ర్ "తాజీము కద్రిస్సలా"లో, ఖల్లాల్ "సున్న"లో, ఆజుర్రి "షరీఅ"లో మరియు ఇబ్ను బత్త "ఇబాన"లో ఉల్లేఖించారు: **"సహాబాల ఒక పెద్ద సంఖ్య మరియు తదితరులు నమాజు విడనాడినవారిని కాఫిర్ అనేవారు"**. మరి కొందరైతే నమాజు వదిలేవాడు కాఫిర్ అనే అధ్యాయం ప్రత్యేకించి దానికి సంబంధించిన నిదర్శనాలు అందులో పేర్కొన్నారు.

సోదరుడు సులైమాన్ బిన్ ఫహ్ ద్ అల్ ఉతైబీ ***"కునూజుస్సలా" (నమాజు నిధులు)*** పేరుతో చిరు పుస్తకం వ్రాసి అందులో ఈ గొప్ప విధిని, ఇస్లాంలో దాని స్థానాన్ని స్పష్ట పరిచారు. నమాజు యొక్క లాభాల్ని దాని ప్రత్యేకతల్ని సైతం తెలియజేస్తూ ఇతర విధులపై దీని (నమాజ్) ప్రాముఖ్యతను చాటి చెప్పారు. దాన్ని నెరవేర్చే వారికి లభించే పుణ్యాలను కూడా మన ముందుంచారు. అల్లాహ్ వారికి మంచి ప్రతిఫలం నొసంగుగాక! మరింత సద్భాగ్యం ప్రసాదించుగాక!

**అబ్దుల్లాహ్ బిన్ అబ్దుర్రహ్మాన్ అస్సఅ్ద్**

---

[1]. తాజీము కద్రిస్సలా 892, అస్సున్న లిల్ ఖల్లాల్ 1379, అల్ ఇబాన 876, షర్హు ఉసూలి ఇఅ్తికాది అహ్లిస్సున్న 1538. దీని సనద్ (పరంపర) హసన్, అందులో ఏ అభ్యంతరం లేదు.

[2]. తాజీము కద్రిస్సలా 947.

[*]. షర్హు ఉసూలి.... 1573.

[3]. అస్సున్న 1372, అల్ ఇబాన 877, షర్హు ఉసూలి.....1539.

# భూమిక

అల్ హందు లిల్లాహిల్ మలికిల్ జబ్బార్, అల్ వాహిదిల్ ఖష్హార్, వ అష్ హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహూ లాషరీక లహూ రబ్బుస్సమావాతి వల్ అర్జి వమా బైనహుమల్ అజీజుల్ గఫ్ఫార్. వ అష్ హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహూ. అల్లాహ్ వారిని ఆకాశాల వైపు ఆహ్వానించి విధి నమాజుల బహుమానం ప్రసాదించాడు. అది విశ్వాసం తర్వాత మొదటి విధి. విశ్వాసుల ఉత్తమ, ప్రథమ, ప్రముఖమైన గుణం.

నిశ్చయంగా నమాజ్ మనస్సుకు మంచి శిక్షణ ఇస్తుంది, ఆత్మను శుద్ధి పరుస్తుంది. హృదయాలను ప్రకాశవంతం చేస్తుంది, అందు వల్ల మనిషిలో అల్లాహ్ యొక్క గొప్పతనం మొలకెత్తుతుంది. తద్వారా మనిషిని సౌభాగ్యవంతునిగా చేసి, అతని నడవడికలో మంచి మార్పును తీసుకు వస్తుంది. ఒకరి వెనుక ఒకరు వచ్చిన అనేక ప్రవక్తల వద్ద తౌహీద్ తర్వాత అతి ముఖ్యమైన సంప్రదాయం ఇది. ఇస్మాఈల్ అలైహిస్సలాం గురించి అల్లాహ్ ఇలా తెలిపాడు:

﴿ وَكَانَ يَأۡمُرُ أَهۡلَهُۥ بِٱلصَّلَوٰةِ وَٱلزَّكَوٰةِ ﴾ (مريم 55)

**"అతను తన ఇంటివారిని నమాజును పాటించండి అని ఆజ్ఞాపించే వాడు".** (సూరె మర్యం 19: 55).

ఈసా అలైహిస్సలాం విషయంలో ఇలా తెలిపాడు:

﴿ وَأَوۡصَٰنِي بِٱلصَّلَوٰةِ وَٱلزَّكَوٰةِ مَا دُمۡتُ حَيّٗا ﴾ (مريم 31)

**"నేను జీవించి ఉన్నంత కాలం నమాజును, జకాతును పాటించు అని ఆజ్ఞాపించాడు".** (సూరె మర్యం 19: 31).

నమాజ్ ద్వారా ప్రతి రోజూ అల్లాహ్ తో సంబంధం పెరుగుతుంది. ఇలా భక్తునికి ఒక రకమైన ఆత్మబలం లభిస్తుంది. అది అతనికి ఇతర విధుల నిర్వహణకు సహాయపడుతుంది.

నిశ్చయంగా నమాజ్‌లోని అమూల్యమైన నిధులు మన కళ్ళ ముందు స్పష్టంగా ఉన్నాయి. కాని గుడ్డివారు ఎలా చూడ గలుగుతారు? నమాజులో గుప్తమైన మూడు నిధులున్నాయి. అల్లాహ్ తో సహాయం కోరిన తర్వాత అన్వేషణ, పరిశీలన మరియు చిత్తశుద్ధి, దృఢ సంకల్పంతో నీవు చేసే ఒకే ఒక్క నమాజు వల్ల సర్వ ముస్లిములోకెల్లా ఎక్కువ ధనసంపత్తి గలవాడవు అవుతావు.

గుప్తమైన మొదటి నిధి: "నమాజు కొరకు సిద్ధమగుట". వుజూ, అజాన్ యొక్క జవాబు మరియు త్వరగా నమాజుకు వెళ్ళడం ద్వారా ఈ రాశికి అర్హుడవు గలవు.

దాగి ఉన్న రెండవ నిధి: పూర్తి శ్రద్ధాభక్తులతో ప్రవక్త పద్ధతి ప్రకారం నమాజు చేస్తూ, దాని అంతరంగంలో మునిగి తేలాడుతూ సంపాదించవచ్చు.

ఇక మూడవ నిధిని నమాజు తర్వాత జిక్ర్, దుఆ మరి సున్నతుల ఆచరణ, ఇంకా దాని తర్వాత నమాజు ప్రతీక్షణలో ఉండి పొందవచ్చు.

ఈ రచనలో ఏదైనా లోటు, పొరపాటు జరిగి ఉంటే మన్నించాలని, దీనిని ముస్లిలకు ప్రయోజనకరమైనదిగా చేయాలని అల్లాహ్ నే వేడు కుంటున్నాను. నా ఈ కృషికి బదులుగా రెట్టింపు పుణ్యాలు; (1. ఇజ్తిహాద్, 2. సరియైన దాని పుణ్యం) ప్రసాదించాలని కూడా ఆ కరుణప్రదాతనే వేడుకుంటున్నాను. వ ఆఖిరు దఅవానా అనిల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్.


అబూ సుల్తాన్ సులైమాన్ బిన్ ఫహ్‌ద్ అల్ ఉతైబి

పోస్ట్ బాక్స్ నం: 270144. రియాజ్. పిన్ కోడ్: 11352


22/10/1424 హిజ్రి

# నమాజు నిధులు

నమాజులో చాలా గొప్ప నిధులు, కోశాగారాలున్నాయి. బహుశా అవి అనేక మందికి తెలియకపోవచ్చు. ఇవి సత్కర్మ, పుణ్యం మరియు హెూదా అంతస్తులతో నిండి ఉన్నాయి. షైతాన్ కూడా మనల్ని వాటి నుండి దూరముంచడానికి సిద్ధమై యున్నాడు. మనం మన నిద్ర (అలక్ష్యం) నుండి  మేల్కొనే సరికి తెలుపబోయే అనేక పుణ్యాల నుండి దూరముంచడానికి కొన్నిటిపై మాత్రమే తృప్తి పడేలా చేశాడు. అందువల్ల మనం ఒక్క నమాజు చేసుకొని వెళ్తాము కాని ఒక్క పుణ్యం కూడా మనకు దక్కదు. - ఇలాంటి పరిస్థితి నుండి అల్లాహ్ మనల్ని కాపాడాలి-. అందుకే 'అల్లాహ్ పై విశ్వాసం' మరియు 'వాచా కర్మ'లో చిత్తశుద్ధి ఆయుధంతో సన్నద్ధమై, (అల్లాహ్) 'సహనం', 'స్మరణం' కోటలో భద్రంగా ఉండి, 'వినయ', 'విమ్రత' కవచం ధరించి యుద్ధపతాకం ఎగిరేసి, గత కాలంలో కోల్పోయిన మన నమాజులను మరియు దానికి సంబంధించిన అమూల్య నిక్షేపాలను, నిధులను కాపాడుకొనుటకు మనోవాంఛలకు మరియు షైతాన్ కు వ్యతిరేకంగా పోరాడుదాం.

ఇకనైనా సమయం రాలేదా? నిద్ర నుండి మేల్కొనే సమయం, ఏమరుపాటును వదులుకునే సమయం, పుణ్యాత్ముల బృందంలో కలిసే సమయం, సత్కార్యాల అకౌంట్ పెంచుకునే సమయం, కరుణామయుని కరుణ, మన్నింపుకై నిరీక్షించి సజ్జనులతో స్వర్గంలో ప్రవేశించేందుకు ప్రయత్నం చేసే సమయం రాలేదా?

నిశ్చయంగా నమాజు నిధులు చాలా ఉన్నాయి. వాటిలో కొన్ని నమాజుకు ముందు పొందవచ్చు. మరి కొన్ని నమాజు మధ్యలో. మిగితావి నమాజు తర్వాత.

ఇక రండి! పయనమవుదాము........'చిత్తశుద్ధి' మరియు 'ధైర్య' నౌకలో నమాజులోని మూడు గుప్తమైన నిధుల అన్వేషణకై ప్రయాణం మొదలెడదాం.

1- మొదటి నిధి: (నమాజుకు ముందు) నమాజు కొరకు సిద్ధమవటం.

2- రెండవ నిధి: (నమాజు సందర్భంలో) నమాజు చేయటం.

3- మూడవ నిధి: (నమాజు తర్వాత) జిక్ర్ మరియు కొన్ని ఆచరణలు.

# మొదటి నిధి (నిక్షేపం)
# నమాజు కొరకు సంసిద్ధత

**ఈ విలువగల నిధిని మనం నమాజులో ప్రవేశించక ముందు నమాజుకు సంబంధించిన ప్రథమ ఏర్పాట్లు మరియు మానసిక, ఆత్మీయ సంసిద్ధతల ద్వారా పొందగలము. దానికి అర్హులమయ్యే మార్గాలు క్రింది విధంగా ఉన్నాయి, శ్రద్ధ వహించండి.**

**1 - వుజూ:**

వుజూ యొక్క ఘనత చాలా గొప్పగా ఉంది. పుణ్యాల సంపాదన, వాటి రెట్టింపులకై ఇది మొదటి మెట్టు. వుజూ ద్వారా ఈ క్రింద తెలుపబడే పుణ్యాలు పొందగలము.

**(అ) అల్లాహ్ యొక్క ప్రేమ:** అల్లాహ్ ఆదేశం:

﴿ إِنَّ ٱللَّهَ يُحِبُّ ٱلتَّوَّٰبِينَ وَيُحِبُّ ٱلۡمُتَطَهِّرِينَ ﴿٢٢٢﴾ ﴾ (البقرة 222)

**{నిశ్చయంగా తౌబా చేసేవారిని మరియు పరిశుద్ధతను పాటించేవారిని అల్లాహ్ ప్రేమిస్తాడు}.** (బఖర 2: 222). అల్లాహ్ మనల్ని ప్రేమించటం కంటే గొప్ప పుణ్యమేమిటి?

షేఖ్ సఅ్దీ తన తఫ్సీర్ -తైసీరుల్ కరీమిర్రహ్మాన్ ఫీ తఫ్సీరి కలామిల్ మన్నాన్-లో చెప్పారు: ఈ ఆయతులో 'పరిశుద్ధతను పాటించేవారు' అంటే పాపాల నుండి దూరముండడం, ఇందులో మలినము నుండి శుద్ధి పొందుట కూడా వస్తుంది. పరిశుభ్రత ఒక ధార్మిక విషయం అని దీని ద్వారా తెలుస్తుంది. ఎలా అంటే దాన్ని పాటించేవారిని అల్లాహ్ ప్రేమిస్తున్నాడని వచ్చింది. అందుకే పరిశుభ్రత నమాజ్, తవాఫ్ మరియు ఖుర్ఆన్ పారాయణానికి ఒక షరతుగా ఉంది.

**(ఆ) వుజూ నీళ్ళతో పాపాల తొలగింపు:**

عَنْ أَبِي هُرَيْرَةَ أَنَّ رَسُولَ الله ﷺ قَالَ: (إِذَا تَوَضَّأَ الْعَبْدُ الْمُسْلِمُ أَوْ الْمُؤْمِنُ فَغَسَلَ وَجْهَهُ خَرَجَ مِنْ وَجْهِهِ كُلُّ خَطِيئَةٍ نَظَرَ إِلَيْهَا بِعَيْنَيْهِ مَعَ الْمَاءِ أَوْ مَعَ آخِرِ قَطْرِ الْمَاءِ فَإِذَا غَسَلَ يَدَيْهِ خَرَجَ مِنْ يَدَيْهِ كُلُّ خَطِيئَةٍ كَانَ بَطَشَتْهَا يَدَاهُ مَعَ الْمَاءِ أَوْ مَعَ آخِرِ قَطْرِ الْمَاءِ فَإِذَا غَسَلَ رِجْلَيْهِ خَرَجَتْ كُلُّ خَطِيئَةٍ مَشَتْهَا رِجْلَاهُ مَعَ الْمَاءِ أَوْ مَعَ آخِرِ قَطْرِ الْمَاءِ حَتَّى يَخْرُجَ نَقِيًّا مِنَ الذُّنُوبِ).

అబూ హురైర ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త ﷺ ఇలా ఉపదేశించారు: **"ముస్లిం లేక మోమిన్ దాసుడు వుజూ చేస్తూ, తన ముఖం కడిగినపుడు ప్రవహించే నీళ్ళతో లేక చివరి నీటి చుక్కతో కళ్ళతో చూసి చేసిన ప్రతి పాపం రాలిపోతుంది (మన్నించబడుతుంది). రెండు చేతులు కడిగినపుడు వెళ్ళే నీళ్ళతో లేక చివరి నీటి చుక్కతో చేయితో పట్టి చేసిన ప్రతి పాపం రాలిపోతుంది. రెండు కాళ్ళు కడిగినపుడు వెళ్ళే నీళ్ళతో లేక చివరి నీటి చుక్కతో కాళ్ళు నడచి చేసిన ప్రతి పాపం రాలిపోతుంది. చివరికి అతను పాపాల నుండి పూర్తిగా పరిశుద్ధుడై వెళ్తాడు".** (ముస్లిం 244).

عَنْ عُثْمَانَ بْنِ عَفَّانَ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (مَنْ تَوَضَّأَ فَأَحْسَنَ الْوُضُوءَ خَرَجَتْ خَطَايَاهُ مِنْ جَسَدِهِ حَتَّى تَخْرُجَ مِنْ تَحْتِ أَظْفَارِهِ).

**"ఎవరు సక్రమంగా వుజూ చేస్తారో అతని శరీరం నుండి అతని పాపాలు దూరమయిపోతాయి. చివరికి అతని గోళ్ళ నుండి వెళ్ళిపోతాయి".** (ముస్లిం 245). మరో గొప్ప ఘనత 68వ పేజిలో చూడండి: *

**(ఇ) ప్రళయదినాన వుజూ అంగములు (కాంతిగా) ప్రకాశిస్తాయి:**

عن أَبِي هُرَيْرَةَ قَالَ إِنِّي سَمِعْتُ النَّبِيَّ ﷺ يَقُولُ: (إِنَّ أُمَّتِي يُدْعَوْنَ يَوْمَ الْقِيَامَةِ غُرًّا مُحَجَّلِينَ مِنْ آثَارِ الْوُضُوءِ فَمَنْ اسْتَطَاعَ مِنْكُمْ أَنْ يُطِيلَ غُرَّتَهُ فَلْيَفْعَلْ).

ప్రవక్త ﷺ ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను అని అబూ హురైర ఉల్లేఖించారు: **"ప్రళయదినాన నా అనుచర సమాజాన్ని (కర్మ విచారణ కోసం) పిలవడం జరుగుతుంది. అప్పుడు వారి ముఖాలు, చేతులు వుజూ ప్రభావంతో తెల్లగా, మహోజ్వలంగా ఉంటాయి. అందువల్ల మీలో ఎవరైనా తమ తెలుపు, తేజస్సులను వృద్ధి చేసుకో దలిస్తే వారు అలా వృద్ధి చేసుకోవచ్చు".** (బుఖారి 136, ముస్లిం 246).

**(ఈ) పాపాల తుడిచివేత మరియు ఉన్నత స్థానం:**

عَنْ أَبِي هُرَيْرَةَ أَنَّ رَسُولَ الله ﷺ قَالَ: (أَلَا أَدُلُّكُمْ عَلَى مَا يَمْحُو اللهُ بِهِ الْخَطَايَا وَيَرْفَعُ بِهِ الدَّرَجَاتِ) قَالُوا: بَلَى يَا رَسُولَ الله قَالَ: (إِسْبَاغُ الْوُضُوءِ عَلَى الْمَكَارِهِ وَكَثْرَةُ الْخُطَا إِلَى الْمَسَاجِدِ وَانْتِظَارُ الصَّلَاةِ بَعْدَ الصَّلَاةِ فَذَلِكُمْ الرِّبَاطُ فَذَلِكُمْ الرِّبَاطُ).

అబూహురైర ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త మహనీయులు ﷺ ఇలా అన్నారు: **"పరమ ప్రభువైన అల్లాహ్ ఏ విషయాల ఆధారంగా అపరాధాలను మన్నిస్తాడో, స్థాయిని ఉన్నతం చేస్తాడో నేను మీకు తెలుపనా?"** దానికి సహచరులు 'దైవప్రవక్తా తప్పక సెలవీయండి' అని బదులిచ్చారు. అప్పుడాయన ఇలా బోధించారు: "(1) **వాతావరణం, పరిస్థితులూ అననుకూలంగా ఉన్నప్పటికీ వుజూ పూర్తిగా చెయ్యటం. (2) మస్జిద్ వైపునకు అధికంగా అడుగులు వెయ్యడం. (3) ఒక నమాజ్ తరువాత మరో నమాజ్ కొరకు నిరీక్షించడం. ఇది రిబాత్‌తో సమానం, ఇది రిబాత్ తో సమానం".** (ముస్లిం 251).

పరిస్థితులూ అననుకూలంగా ఉండుట: అంటే చలి కాలంలో చల్ల దనం, లేక అనారోగ్యం వల్ల చలనం, కదలిక కష్టంగా తోచినపుడు వుజు చేయడం కూడా కష్టంగా అనిపిస్తుంది. అయితే ఇలాంటి సందర్భంలో పాపాల మన్నింపు, పుణ్యాల రెట్టింపు, స్వర్గంలో ప్రవేశముద్దేశంతో పై మూడు కార్యాలు నెరవేర్చువాడిని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పాపాల మన్నింపు మరియు షహాదత్ అపేక్షతో శత్రువు మధ్యలో పహరా కాయడం (రిబాత్)తో పోల్చారు.

మరికొందరి అభిప్రాయ ప్రకారం, వీటిని 'రిబాత్' అనటానికి కారణ మేమంటే అవి మనిషిని పాపాల నుండి దూరముంచుతాయి. నిజము దేవుడెరుగును. (అల్ మత్జురుర్రాబిహ్ ఫీ సవాబిల్ అమలిస్సాలిహ్ లిల్ హాఫిజ్ అబూ ముహమ్మద్ షర్ఫుద్దీన్ అబ్దుల్ మోమిన్ అద్దిమ్యాతి).

**(ఉ) పాపాల క్షమాపణ మరియు స్వర్గ ప్రవేశం:**

عَنْ عُثْمَانَ أَنَّهُ تَوَضَّأَ ثُمَّ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (مَنْ تَوَضَّأَ نَحْوَ وُضُوئِي هَذَا ثُمَّ صَلَّى رَكْعَتَيْنِ لَا يُحَدِّثُ فِيهِمَا نَفْسَهُ غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ).

ఉస్మాన్ రజియల్లాహు అన్హు వుజూ చేసి ఇలా చెప్పారు: నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఇలాగే వుజూ చేస్తూ ఉండగా చూశాను. పిదప ఆయన ఇలా ప్రవచించారు: "**ఎవరు నా ఈ పద్ధతి ప్రకారం వుజూ చేసి, మనసులో ఎలాంటి (ప్రాపంచిక) ఆలోచనలు రానివ్వకుండా పూర్తి ఏకాగ్రతతో రెండు రకాతుల నమాజు చేస్తారో అతని గత పాపాలు క్షమించబడతాయి".** (బుఖారీ 1934, ముస్లిం 226).

عَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ الْجُهَنِيِّ أَنَّ رَسُولَ الله ﷺ قَالَ: (مَا مِنْ أَحَدٍ يَتَوَضَّأُ فَيُحْسِنُ الْوُضُوءَ وَيُصَلِّي رَكْعَتَيْنِ يُقْبِلُ بِقَلْبِهِ وَوَجْهِهِ عَلَيْهِمَا إِلَّا وَجَبَتْ لَهُ الْجَنَّةُ).

ప్రవక్త ﷺ ఇలా ఉపదేశించారని ఉఖ్బా బిన్ ఆమిర్ ఉల్లేఖించారు: "**ఎవరైనా ఒకరు ఉత్తమ రీతిలో వుజూ చేసుకొని, పూర్తి శ్రద్ధాభక్తులతో రెండు రకాతుల నమాజు చేసినచో అతనికి తప్పక స్వర్గం లభిస్తుంది".** (అబూ దావూద్ 906, ముస్లిం 234).

## 2 - *వుజూ తర్వాత దుఆ:*

వుజూ తర్వాత దుఆ యొక్క ఘనత చాలా ఉంది. మొదటి నిధిలోని మరికొన్ని పుణ్యాల అన్వేషణలో మనం ఉన్నాము. వుజూ తర్వాత గల ప్రత్యేక దుఆల ద్వారా క్రింది పుణ్యాలు సంపాదించవచ్చు.

**(అ) స్వర్గపు ఎనిమిది ద్వారాల్లో ఇష్టమున్న ద్వారము నుండి ప్రవేశించే స్వేచ్ఛ:**

عَنْ عُمَرَ بنِ الخَطَّابِ عَنْ رَسُولِ اللهِ ﷺ قَالَ: (مَا مِنْكُمْ مِنْ أَحَدٍ يَتَوَضَّأُ فَيُسْبِغُ الْوَضُوءَ ثُمَّ يَقُولُ: أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ إِلَّا فُتِحَتْ لَهُ أَبْوَابُ الْجَنَّةِ الثَّمَانِيَةُ يَدْخُلُ مِنْ أَيِّهَا شَاءَ).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచించారని ఉమర్ బిన్ ఖత్తాబ్ ఉల్లేఖించారు: "**మీలో ఎవరైనా సంపూర్ణంగా వుజూ చేసి, "అష్ హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహూ లా షరీక లహూ వ అష్ హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహూ" చదివితే వారి కొరకు స్వర్గపు ఎనిమిది ద్వారాలు తెరువబడతాయి. తాను కోరిన ద్వారము నుండి అతను అందులో ప్రవేశించవచ్చు".** (ముస్లిం 234).

**(ఆ) తోలుకాగితంలో పేరు వ్రాయబడి దానిపై ముద్ర వేయబడు తుంది. అది ప్రళయదినం వరకు తీయబడదు:**

عَنْ أَبِي سَعِيدِ الخُدرِي  قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (مَنْ تَوَضَّأَ فَقَالَ: سُبْحَانَكَ اللَّهُمَّ وَ بِحَمْدِكَ أَشْهَدُ أَن لاَ إِلَهَ إِلاَّ أَنتَ أَسْتَغْفِرُكَ وَأَتُوبَ إِلَيكَ، كُتِبَ فِي رِق ثم جعل في طابع فلم يكسر إلى يوم القيامة).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారని అబూ సఈద్ ఖుద్రీ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: "**ఎవరైనా వుజూ చేసి, "సుబ్ హానకల్లాహుమ్మ వ బిహందిక అష్ హదు అల్లాఇలాహ ఇల్లా అంత అస్తగ్ఫిరుక వ అతూబు ఇలైక" చదువుతారో అతని పేరు తోలు కాగితంలో వ్రాయబడుతుంది. ముద్ర వేయబడుతుంది. ప్రళయదినం వరకు తీయబడదు**"[1].

## 3 - *మిస్వాక్ :*

ఒక పుణ్యం తర్వాత మరో పుణ్యం సంపాదించడంలోనే ఉన్నాము, ఇప్పుడు మనం (మిస్వాక్) స్టేషన్‌లో ఉన్నాము. ఈ గొప్ప పుణ్యం గురించి చదవండి: **మిస్వాక్ నోటిని శుభ్రం చేయునది, అల్లాహ్ ను సంతృప్తి పరచునది.** ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారని ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లఖించారు: "**మిస్వాక్ నోటి శుభ్రత మరియు అల్లాహ్ ను సంతృప్తి పరచునది**"[2].

## 4 - *నమాజు కొరకు తొలిసమయంలో వెళ్ళటం:*

నమాజు కొరకు తొలి సమయంలో (త్వరగా, శీఘ్రముగా) బయలు దేరుట చాలా ఘనతగల విషయం. ప్రవక్త మహనీయులు సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారని అబూ హురైర  ఉల్లేఖించారు:

عَنْ أَبِي هُرَيْرَةَ   أَنَّ رَسُولَ الله ﷺ قَالَ: (لَوْ يَعْلَمُ النَّاسُ مَا فِي النِّدَاءِ وَالصَّفِّ الْأَوَّلِ ثُمَّ لَمْ يَجِدُوا إِلَّا أَنْ يَسْتَهِمُوا عَلَيْهِ لَاسْتَهَمُوا وَلَوْ يَعْلَمُونَ مَا فِي التَّهْجِيرِ لَاسْتَبَقُوا إِلَيْهِ).

**"అజాన్ చెప్పడంలో, మొదటి పంక్తిలో చేరడంలో ఎంత పుణ్యం ఉందో ప్రజలకు గనక తెలిస్తే, ఆ అవకాశాలు లాటరీ పద్ధతి ద్వారా మాత్రమే లభిస్తాయని తెలిస్తే, వారు తప్పకుండా పరస్పరం లాటరీ వేసుకుంటారు. అలాగే వేళ కాగానే తొలి సమయంలో (మస్జిద్) చేరడంలో ఎంత పుణ్యం ఉందో తెలిస్తే, అందులో కూడా ప్రజలు ఒకర్నొకరు మించిపోవడానికి పోటీపడతారు".** (బుఖారీ 615, ముస్లిం 437).

జుమా నమాజు కొరకు తొలి సమయంలో వెళ్ళటంలో ప్రత్యేక శ్రేష్ఠత మరియు చెప్పరాని విశిష్ఠత ఉంది. ఈ హదీసుపై శ్రద్ధ వహించండి. ఔస్ బిన్ ఔస్  ఉల్లేఖనం ప్రకారం, ప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారు:

عَنْ أَوسِ بنِ أَوسٍ  قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (مَنْ غَسَّلَ وَ اغْتَسَلَ يومَ الْـجُمُعَةِ وَ بَكَّرَ وَ ابْتَكَرَ وَدَنَا مِنَ الإِمَامِ فَأَنصَتَ، كَانَ لَهُ بِكُلِّ خُطوَةٍ يَخطُوهَا صِيامُ سَنَةٍ وَ قِيامُها وَ ذَلِكَ عَلَى الله يَسير).

**"ఎవరు జుమా రోజు తలంటు స్నానం చేసి, తొలి సమయంలో అందరి కంటే ముందుగా (మస్జిద్ చేరుకుని), ఇమాంకు సమీపంగా నిశ్శబ్దంగా కూర్చున్నాడో, అతను నడిచే ప్రతి అడుగుకు బదులుగా ఒక సంవత్సరపు ఉపవాసాల మరియు ఒక సంవత్సరపు తహజ్జుద్ (నడిరేయి) నమాజ్ చేసినంత పుణ్యం లభిస్తుంది. ఇది అల్లాహ్‌కు ఎంత మాత్రం కష్టం కాదు"**[3].

**జుమా కొరకు ఒక్కో అడుగుపై ఒక సంవత్సరపు ఉపవాసాల మరియు తహజ్జుద్ చేసినంత పుణ్యం!! ఇంతకంటే గొప్ప శ్రేష్ఠత, ఘనతగల ఫలితం ఇంకేముంది?**

నిరంతరం నమాజు కొరకు తొలి సమయంలో వెళ్ళటం మనసంతా మస్జిద్ లోనే ఉందన్నదానికి సంకేతం. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఉపదేశించారు: "**అల్లాహ్ ఛాయ తప్ప మరెలాంటి ఛాయ లభించని (ప్రళయ)దినాన అల్లాహ్ ఏడుగురు వ్యక్తులను తన నీడ పట్టున ఆశ్రయమిస్తాడు. అందులో ఒకడు: మస్జిద్ నుండి వెళ్ళినప్పటి నుండీ అక్కడికి తిరిగి వచ్చే వరకు మనసంతా మస్జిదులోనే ఉండేటటువంటి వ్యక్తి**". (తిర్మిజి 2391, బుఖారి 660, ముస్లిం 1031).

---

1. (సునన్ నిసాయీ అల్ కుబ్రా/ బాబు మా యఖూలు ఇజా ఫరగ మిన్ వుజూఇహీ. 9909. 6/25. సహీహుత్తర్గీబు వత్తర్‌హీబ్ 225. సహీహుల్ జామిఅ్ 6170).

2. నిసాయి 5, ఇబ్ను మాజ 289, బుఖారీ ముఅల్లఖన్ హ. నం. 1933 తర్వాత. ముస్నద్ అహ్మద్ 1/3).

3. అల్ ముఅజముల్ కబీర్ లిత్తబ్రానీ 1/214. అహ్మద్ 4/9. దీని భావం అబూ దావూద్ 345. తిర్మిజి 496. నిసాయీ 1381. ఇబ్ను మాజ 1087లో ఉంది.

## 5 - *అజాన్‌కు బదులు పలకటం:*

ఇప్పటికీ మనం నమాజుకు సంబంధించిన నిధుల మధ్య ఉత్తమ మైన సుకృతాలు, అమూల్యమైన పుణ్యాల అన్వేషణలో ఉన్నాము. అజాన్ యొక్క జవాబు ద్వారా స్వర్గం పొందవచ్చన్న శుభవార్త ప్రవక్త ﷺ ఇచ్చియున్నారు. ఈ రెండు హదీసులపై శ్రద్ధ వహించండి:

عَنْ عُمَرَ بْنِ الْخَطَّابِ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (إِذَا قَالَ الْمُؤَذِّنُ اللهُ أَكْبَرُ اللهُ أَكْبَرُ فَقَالَ أَحَدُكُمْ اللهُ أَكْبَرُ اللهُ أَكْبَرُ ثُمَّ قَالَ أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ قَالَ أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ ثُمَّ قَالَ أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَسُولُ الله قَالَ أَشْهَدُ أَنَّ مُحَمَّدًا رَسُولُ الله ثُمَّ قَالَ حَيَّ عَلَى الصَّلَاةِ قَالَ لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِالله ثُمَّ قَالَ حَيَّ عَلَى الْفَلَاحِ قَالَ لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِالله ثُمَّ قَالَ اللهُ أَكْبَرُ اللهُ أَكْبَرُ قَالَ اللهُ أَكْبَرُ اللهُ أَكْبَرُ ثُمَّ قَالَ لَا إِلَهَ إِلَّا اللهُ قَالَ لَا إِلَهَ إِلَّا اللهُ مِنْ قَلْبِهِ دَخَلَ الْجَنَّةَ).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచించారని ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: **"ముఅజ్జిన్ అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ అన్నపుడు దానికి జవాబుగా మీలో ఒకడు తన హృదయాంతరంతో అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ అంటే, అతను (ముఅజ్జిన్) అష్ హదు అల్లాఇలాహ ఇల్లల్లాహ్ అన్నపుడు ఇతను (మీలో ఒకడు) అష్ హదు అల్లాఇలాహ ఇల్లల్లాహ్ అంటే, అతను అష్ హదు అన్న ముహమ్మదర్రసూలుల్లాహ్ అన్నపుడు ఇతను అష్ హదు అన్న ముహమ్మదర్రసూలుల్లాహ్ అంటే, అతను హయ్య అలస్సలా అన్నపుడు ఇతను లాహౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్ అంటే, అతను హయ్య అలల్ ఫలాహ్ అన్నపుడు ఇతను లాహౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్ అంటే అతను అల్లాహు అక్బర్ అన్నపుడు ఇతను అల్లాహు అక్బర్ అంటే మళ్ళీ అతను లా ఇలాహ ఇల్లల్లాహ్ అన్నపుడు ఇతను లా ఇలాహ ఇల్లల్లాహ్ అంటే ఇతను స్వర్గంలో ప్రవేశిస్తాడు"**. (ముస్లిం 385).

عَنْ أَبِي هُرَيْرَةَ يَقُولُ كُنَّا مَعَ رَسُولِ الله ﷺ بِتَلَعَاتِ الْيَمَنِ فَقَامَ بِلَالٌ يُنَادِي فَلَمَّا سَكَتَ قَالَ رَسُولُ الله ﷺ: (مَنْ قَالَ مِثْلَ مَا قَالَ هَذَا يَقِينًا دَخَلَ الْجَنَّةَ).

అబూ హురైరా రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: మేము ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో యమన్ వైపున హిజాజులో ఒక ఎత్తైన ప్రదేశంలో ఉండగా, బిలాల్ నిలబడి అజాన్ ఇచ్చాక, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: **"ఇతను (బిలాల్) చెప్పినట్లు పూర్తి నమ్మకంతో ఎవరు జవాబిస్తారో అతను స్వర్గంలో ప్రవేశిస్తాడు"**. (అహ్మద్ 2/352. నిసాయీ 668).

## 6 - *అజాన్ తర్వాత దుఆ:*

అజాన్ తర్వాత దుఆ యొక్క ఘనత కూడా గొప్పగా ఉంది. కాని అనేకులు దీని పట్ల అశ్రద్ధ వహిస్తున్నరు. దాని సారాంశం క్రింది విధంగా ఉంది:

### (అ) పాపాల మన్నింపు:

عَنْ سَعْدِ بْنِ أَبِي وَقَّاصٍ عَنْ رَسُولِ الله أَنَّهُ قَالَ: (مَنْ قَالَ حِينَ يَسْمَعُ الْمُؤَذِّنَ وَأَنَا أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ رَضِيتُ بِالله رَبًّا وَبِمُحَمَّدٍ رَسُولًا وَبِالْإِسْلَامِ دِينًا غُفِرَ لَهُ ذَنْبُهُ).

సఅద్ బిన్ వఖ్ఖాస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ముఅజ్జిన్ అజాన్ విన్నాక 'వ అన అష్ హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహు లా షరీక లహూ వఅష్ హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహూ, రజీతు బిల్లాహి రబ్బా వబి ముహమ్మదిర్ రసూలా వబిల్ ఇస్లామి దీనా' చదివిన వారి పాపాలు మన్నించబడతాయి"**. (ముస్లిం 386, అబూ దావూద్ 525, తిర్మిజీ 210, నిసాయీ 672, ఇబ్ను మాజ 721).

### (ఆ) ప్రళయదినాన ప్రవక్త యొక్క సిఫారసుకు అర్హుడవుతాడు:

عَنْ جَابِرِ بْنِ عَبْدِ الله أَنَّ رَسُولَ الله ﷺ قَالَ: (مَنْ قَالَ حِينَ يَسْمَعُ النِّدَاءَ اللَّهُمَّ رَبَّ هَذِهِ الدَّعْوَةِ التَّامَّةِ وَالصَّلَاةِ الْقَائِمَةِ آتِ مُحَمَّدًا الْوَسِيلَةَ وَالْفَضِيلَةَ وَابْعَثْهُ مَقَامًا مَحْمُودًا الَّذِي وَعَدْتَهُ حَلَّتْ لَهُ شَفَاعَتِي يَوْمَ الْقِيَامَةِ).

**"'అల్లాహుమ్మ రబ్బ హాజిహిద్దావతిత్తామ్మతి వస్సలాతిల్ ఖాఇమతి ఆతి ముహమ్మదనిల్ వసీలత వల్ ఫజీలత వబ్అస్ హు మఖామమ్ మహ్మూద నిల్లజీ వఅత్తహూ' అన్న దుఆ ఎవరు అజాన్ విన్న తర్వాత చదువుతారో వారు ప్రళయదినాన నా సిఫారసుకు అర్హులవు తార**"ని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్త ఇచ్చినట్లు జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ } ఉల్లేఖించారు. (బుఖారీ 614).

## 7 - *నమాజ్ కొరకు నడచి వెళ్ళడం:*

నమాజు కొరకు నడచి వెళ్ళడంలో అమూల్యమైన పుణ్యాలున్నాయి. అవి విశ్వాసి యొక్క సత్కర్మల అకౌంట్ ను పెంచుతాయి. దీనిని సంక్షిప్తంగా క్రింద తెలియజేస్తున్నాము:

**(అ) స్వర్గంలో ఆతిథ్యం:**

عَنْ أَبِي هُرَيْرَةَ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: (مَنْ غَدَا إِلَى الْمَسْجِدِ أَوْ رَاحَ أَعَدَّ اللهُ لَهُ فِي الْجَنَّةِ نُزُلًا كُلَّمَا غَدَا أَوْ رَاحَ).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధించారని అబూ హురైరా రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: **"ప్రతి రోజు ఉదయం, సాయంత్రం నమాజు చేయడానికి మస్జిదుకు వెళ్ళే వ్యక్తి కోసం అల్లాహ్ స్వర్గంలో ఆతిథ్యం ఇస్తాడు"**. (ముస్లిం 669, బుఖారి 662).

**(ఆ) పాపాల మన్నింపు మరియు స్థానాల ఉన్నతం:**

عَنْ أَبِي هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: (مَنْ تَطَهَّرَ فِي بَيْتِهِ ثُمَّ مَشَى إِلَى بَيْتٍ مِنْ بُيُوتِ اللهِ لِيَقْضِيَ فَرِيضَةً مِنْ فَرَائِضِ اللهِ كَانَتْ خَطْوَتَاهُ إِحْدَاهُمَا تَحُطُّ خَطِيئَةً وَالْأُخْرَى تَرْفَعُ دَرَجَةً).

అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారు: **"ఎవరైనా తనింట్లో వుజూ చేసుకొని అల్లాహ్ గృహాల్లోని ఒక గృహానికి అల్లాహ్ విధుల్లోని ఒక విధి నెరవేర్చడానికి బయలుదేరుతే అతని ఒక అడుగుకు బదులుగా పాప మన్నింపు జరిగితే రెండవ అడుగుకు బదులు అతని స్థానం పెరుగుతుంది"**. (ముస్లిం 666).

**(ఇ) అతి గొప్ప ప్రతిఫలం:**

عَنْ أَبِي مُوسَى قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: (إِنَّ أَعْظَمَ النَّاسِ أَجْرًا فِي الصَّلَاةِ أَبْعَدُهُمْ إِلَيْهَا مَمْشًى فَأَبْعَدُهُمْ وَالَّذِي يَنْتَظِرُ الصَّلَاةَ حَتَّى يُصَلِّيَهَا مَعَ الْإِمَامِ أَعْظَمُ أَجْرًا مِنَ الَّذِي يُصَلِّيهَا ثُمَّ يَنَامُ).

అబూ మూసా ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా శుభవార్తిచ్చారు: **"నమాజు విషయంలో అందరికంటే గొప్ప ఫలానికి అర్హుడు అందరికంటే ఎక్కువ దూరం నుండి నమాజు కోసం నడిచి వచ్చేవాడు. నమాజు తొందరగా చేసి పడుకునే వ్యక్తి కంటే సామూహిక నమాజు కోసం ఎదురు చూస్తూ ఇమాంతో నమాజు చేసుకునే వ్యక్తి ఎక్కువ పుణ్యానికి అర్హుడవుతాడు"**. (ముస్లిం 662, బుఖారీ 651).

**(ఈ) ప్రళయదినాన సంపూర్ణ కాంతి:**

عَنْ بُرَيْدَةَ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: (بَشِّرْ الْمَشَّائِينَ فِي الظُّلَمِ إِلَى الْمَسَاجِدِ بِالنُّورِ التَّامِّ يَوْمَ الْقِيَامَةِ).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారని బురైద రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: **"చీకట్లో నడుచుకుంటూ మస్జిద్ కు వెళ్ళే వారికి ప్రళయదినాన సంపూర్ణ కాంతి శుభవార్త ఇవ్వండి"**. (తిర్మిజి 223. అబూ దావూద్ 561).

**(క) సదకా:**

عَن أَبِي هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ :.... (وَالْكَلِمَةُ الطَّيِّبَةُ صَدَقَةٌ وَكُلُّ خُطْوَةٍ تَمْشِيهَا إِلَى الصَّلَاةِ صَدَقَةٌ).

అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: **"మంచి మాట ఒక సదకా (దానం) మరియు నమాజు కొరకు మస్జిదుకు వెళ్తున్నప్పుడు వేసే ప్రతి అడుగు దానమే"**. (బుఖారీ 2891, ముస్లిం 1009).

మస్జిదులో ప్రవేశిస్తూ చదువు దుఆ ఘనత చూడండి పేజి 69లో***

## 8 - *మొదటి పంక్తిలో నిలబడటానికి ముందంజ వేయటం - కుడి పంక్తి:*

**(అ)** మొదటి పంక్తిలో ఉండే కాంక్షలో కూడా గొప్ప ఘనత ఉంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దాని నిర్ణీత ఫలితం తెలుపకుండా మౌనం వహించడమే దాని గొప్ప శ్రేష్ఠతను సూచిస్తుంది. ఆయన ప్రవచనం ఇలా ఉంది:

عَنْ أَبِي هُرَيْرَةَ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: (لَوْ يَعْلَمُ النَّاسُ مَا فِي النِّدَاءِ وَالصَّفِّ الْأَوَّلِ ثُمَّ لَمْ يَجِدُوا إِلَّا أَنْ يَسْتَهِمُوا عَلَيْهِ لَاسْتَهَمُوا وَلَوْ يَعْلَمُونَ مَا فِي التَّهْجِيرِ لَاسْتَبَقُوا إِلَيْهِ وَلَوْ يَعْلَمُونَ مَا فِي الْعَتَمَةِ وَالصُّبْحِ لَأَتَوْهُمَا وَلَوْ حَبْوًا).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారని అబూ హురైరా ఉల్లేఖించారు: "**అజాన్ చెప్పడంలో, మొదటి పంక్తిలో చేరడంలో ఎంత పుణ్యం ఉందో ప్రజలకు గనక తెలిస్తే, ఆ అవకాశాలు లాటరీ పద్ధతి ద్వారా మాత్రమే లభిస్తాయని తెలిస్తే, వారు తప్పకుండా పరస్పరం లాటరీ వేసుకుంటారు. అలాగే వేళ కాగానే తొలి సమయంలో (మస్జిద్) చేరడంలో ఎంత పుణ్యం ఉందో తెలిస్తే, అందులో కూడా ప్రజలు ఒకర్నొకరు మించిపోవడానికి పోటీపడతారు**". (బుఖారీ 615, ముస్లిం 437).

**(ఆ) దైవదూతలతో పోలిక:**

عَنْ جَابِرِ بْنِ سَمُرَةَ قَالَ: خَرَجَ عَلَيْنَا رَسُولُ الله ﷺ فَقَالَ :(أَلَا تَصُفُّونَ كَمَا تَصُفُّ الْـمَلَائِكَةُ عِنْدَ رَبِّهَا فَقُلْنَا يَا رَسُولَ الله وَكَيْفَ **تَصُفُّ الْـمَلَائِكَةُ عِنْدَ رَبِّهَا قَالَ يُتِمُّونَ الصُّفُوفَ الْأُوَلَ وَيَتَرَاصُّونَ فِي الصَّفِّ**).

జాబిర్ బిన్ సముర రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం ఒకసారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మా మధ్యలో వచ్చి "**దైవదూతలు తమ ప్రభువు ముందు ఏ విధంగా బారులు తీరియుంటారో మీరు ఆ విధంగా మీ పంక్తులను సరి చేసుకోరా?**" అని ప్రశ్నించారు. 'దైవదూతలు తమ ప్రభువు ముందు ఎలా బారులు తీరియుంటారు ప్రవక్తా' అని మేమడిగాము. "**మొదటి పంక్తి పూర్తి చేశాకే దాని తర్వాత పంక్తిలో నిలబడతారు. మరియు దగ్గర దగ్గరగా కట్టు దిట్టంగా నిలబడతారు**" అని చెప్పారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం. (ముస్లిం 430).

**(ఇ) పురుషులకు ఏది మేలు?**

عَنْ أَبِي هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (**خَيْرُ صُفُوفِ الرِّجَالِ أَوَّلُهَا وَشَرُّهَا آخِرُهَا وَخَيْرُ صُفُوفِ النِّسَاءِ آخِرُهَا وَشَرُّهَا أَوَّلُهَا**)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారని అబూ హురైరా ఉల్లేఖించారు: "**పురుషుల మేలైన పంక్తి మొదటి పంక్తి, చెడ్డది చివరిది. స్త్రీల మేలైన పంక్తి చివరిది. చెడ్డది మొదటిది**". (ముస్లిం 440).

**(ఈ) వెనకుండే వారిని అల్లాహ్ వెనకనే ఉంచాలన్న ప్రవక్త శాపనార్థానికి దూరంగా ఉండవచ్చు:**

عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ أَنَّ رَسُولَ الله ﷺ رَأَى فِي أَصْحَابِهِ تَأَخُّرًا فَقَالَ لَهُمْ (**تَقَدَّمُوا فَأْتَمُّوا بِي وَلْيَأْتَمَّ بِكُمْ مَنْ بَعْدَكُمْ لَا يَزَالُ قَوْمٌ يَتَأَخَّرُونَ حَتَّى يُؤَخِّرَهُمْ الله**).

అబూ సఈద్ ఖుద్రీ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: ఒకసారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల్ని నమాజులోని పంక్తుల నుండి వెనక ఉండడాన్ని చూసి ఇలా చెప్పారు: "**ముందుకు రండి, నన్ను అనుసరించండి. మీ వెనక ఉన్నవారు మిమ్మల్ని అనుసరించాలి. కొందరు ప్రజలు ఎల్లప్పుడూ వెనకే ఉంటుంటారు చివరికి అల్లాహ్ వారిని వెనకే ఉండనిస్తాడు**". (ముస్లిం 438).

**(క) మొదటి పంక్తుల్లో ఉన్నవారిపై అల్లాహ్ మరియు ఆయన దూతల దీవెనలు:**

عَنْ الْبَرَاءِ بْنِ عَازِبٍ قَالَ: كَانَ رَسُولُ الله ﷺ يَتَخَلَّلُ الصَّفَّ مِنْ نَاحِيَةٍ إِلَى نَاحِيَةٍ يَمْسَحُ صُدُورَنَا وَمَنَاكِبَنَا وَيَقُولُ: (**لَا تَخْتَلِفُوا فَتَخْتَلِفَ قُلُوبُكُمْ**) وَكَانَ يَقُولُ: (**إِنَّ اللهَ وَمَلَائِكَتَهُ يُصَلُّونَ عَلَى الصُّفُوفِ الْأُوَلِ**).

బరా బిన్ ఆజిబ్ ﷺ ఉల్లేఖించారు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పంక్తుల మధ్య వచ్చి మా భుజాలను, ఛాతిని వెనకా ముందు ఉండ కుండా సరిచేసేవారు. ఇంకా ఇలా అనేవారు: "**మీరు విభిన్న రీతుల్లో పంక్తిలో నిలబడకండి. అందువల్ల మీలో మనస్పర్థలు ఏర్పడవచ్చు**". ఇంకా ఇలా అనేవారు: "**మొదటి పంక్తుల్లో ఉన్నవారిపై అల్లాహ్ మరియు దైవదూతలు దరూద్ పంపుతారు**". (అబూ దావూద్ 664).

## *9 - సున్నతె ముఅక్కద:*

**(అ) నిరంతరం సున్నతె ముఅక్కద చదివేవారు స్వర్గంలో ఒక గృహానికి అర్హులవుతారు.**

عَنْ أُمِّ حَبِيبَةَ زَوْجِ النَّبِيِّ ﷺ أَنَّهَا قَالَتْ سَمِعْتُ رَسُولَ الله ﷺ يَقُولُ: (**مَا مِنْ عَبْدٍ مُسْلِمٍ يُصَلِّي لله كُلَّ يَوْمٍ ثِنْتَيْ عَشْرَةَ رَكْعَةً تَطَوُّعًا غَيْرَ فَرِيضَةٍ إِلَّا بَنَى اللهُ لَهُ بَيْتًا فِي الْـجَنَّةِ أَوْ إِلَّا بُنِيَ لَهُ بَيْتٌ فِي الْـجَنَّةِ**).

ప్రవక్త ﷺ చెప్పగా నేను విన్నానని ఆయన సతీమణి ఉమ్మె హబీబ ఉల్లేఖించారు: "**ముస్లిం దాసుడు ప్రతి రోజు ఫర్జ్ నమాజు కాకుండా పన్నెండు రకాతుల నఫిల్ నమాజు అల్లాహ్ కొరకు చేస్తూ ఉంటే అల్లాహ్ అతని కొరకు స్వర్గంలో ఒక ఇల్లు నిర్మిస్తాడు. లేక ఒక ఇల్లు అతని కొరకు నిర్మించబడుతుంది**". (ముస్లిం 728).

సున్నతె ముఅక్కదలో కొన్ని ఫర్జ్ నమాజుకు ముందున్నాయి, మరి కొన్ని తర్వాతున్నాయి. అవి మొత్తం 12 రకాతులు.

### *ఫర్జ్ కంటే ముందున్నవి:*

1- ఫజ్ర్ నమాజుకు ముందు రెండు రకాతులు: ప్రవక్త ﷺ ప్రవచించారని ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖించారు:

عَنْ عَائِشَةَ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: (رَكْعَتَا الْفَجْرِ خَيْرٌ مِنْ الدُّنْيَا وَمَا فِيهَا).

"ఫజ్ర్‌కు ముందు రెండు రకాతులు ప్రపంచము మరియు అందులో ఉన్నవాటి కంటే ఉత్తమమైనవి". (ముస్లిం 725).

నాతో పాటు మీరు కూడా ఈ హదీసుపై శ్రద్ధ చూపండి: ఫజ్ర్ సున్నతులు ప్రపంచం, వాటిపై ఉన్న డబ్బు, ధనము, బిల్డింగులు, కార్ల కంటే చాలా మేలైనవి.

2- జొహ్ర్ కు ముందు 4రకాతులు.

### *ఫర్జ్ తర్వాతవి:*

1- జొహ్ర్ తర్వాత రెండు. 2- మగ్రిబ్ తర్వాత రెండు. 3- ఇషా తర్వాత రెండు.

**(ఆ) అస్ర్ కు ముందు నాలుగు** రకాతులు చేయడం వల్ల అవి చేసేవారికి ప్రవక్త చేసిన రహ్మత్ యొక్క దుఆలో పాలుపంచుకునే భాగ్యం లభిస్తుంది. ఇబ్నె ఉమర్ ఉల్లేఖించారు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారు:

عَنْ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (رَحِمَ اللهُ امْرَأً صَلَّى قَبْلَ الْعَصْرِ أَرْبَعًا).

**"అస్ర్‌కు ముందు నాలుగు రకాతులు చదివేవారి పై అల్లాహ్ కరుణ కురియుగాకా!"**. (అబూ దావూద్ 1271, తిర్మిజి 430).

## 10 - *అజాన్ మరియు ఇఖామత్ మధ్యలో దుఆ:*

నమాజు వైపునకు త్వరగా వెళ్ళడం వల్ల అజాన్ మరియు ఇఖామత్ మధ్య దుఆ చేసే భాగ్యం కలుగుతుంది. మరియు ఇది దుఆ అంగీకార సమయం గనుక అదృష్టంగా భావించాలి. సమయమే గాకుండా మస్జిద్ స్థలం గనుక దాని శ్రేష్ఠతను దృష్టిలో ఉంచుకోవాలి. ఇంకా నమాజు కొరకు వేచి ఉండి దుఆ చేయడం అన్నది మరీ ఘనత గల విషయం. (ఇలా దుఆ అంగీకరించబడే అవకాశం ఎన్నో రకాలుగా ఉంది). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచించారు:

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (الدُّعَاءُ لَا يُرَدُّ بَيْنَ الْأَذَانِ وَالْإِقَامَةِ)

**"అజాన్ మరియు ఇఖామత్ మధ్యలోని దుఆ త్రోసిపుచ్చబడదు"**. (తిర్మిజి 212, ముస్నద్ అహ్మద్ 3/119).

## 11 - *నమాజు కొరకు వేచియుండుట:*

నమాజు కొరకు వేచియుండడం అనేక పుణ్యాలకు నిన్ను అర్హునిగా చేస్తుంది:

**(అ) నమాజు కొరకు వేచియుండుట నమాజు ఘనతకు సమానం:**

عَنْ أَبِي هُرَيْرَةَ أَنَّ رَسُولَ الله ﷺ قَالَ: (لَا يَزَالُ أَحَدُكُمْ فِي صَلَاةٍ مَا دَامَتْ الصَّلَاةُ تَحْبِسُهُ).

ప్రవక్త ﷺ ప్రవచించారని అబూ హురైరా ఉల్లేఖించారు: **"మీలో ఒక వ్యక్తి నమాజు కొరకు వేచి ఉన్నంత కాలం నమాజు చేస్తున్న పుణ్యం పొందుతాడు"**. (బుఖారి 659, ముస్లిం 649).

**(ఆ) దైవదూతల ఇస్తిగ్ఫార్ (క్షమాభిక్ష:)**

عَنْ أَبِي هُرَيْرَةَ أَنَّ رَسُولَ الله ﷺ قَالَ: (لَا يَزَالُ الْعَبْدُ فِي صَلَاةٍ مَا كَانَ فِي مُصَلَّاهُ يَنْتَظِرُ الصَّلَاةَ وَتَقُولُ الْـمَلَائِكَةُ اللَّهُمَّ اغْفِرْ لَهُ اللَّهُمَّ ارْحَمْهُ حَتَّى يَنْصَرِفَ أَوْ يُحْدِثَ).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారని అబూ హురైరా రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: **"మనిషి ఎంత వరకు నమాజు చేసుకున్న స్థలంలో కూర్చొని ఉంటాడో అంతవరకూ అతనికి నమాజు చేస్తున్నంత పుణ్యం లభిస్తుంది. అతను అక్కడి నుండి లేచిపోనంత వరకు లేదా అపానవాయువు వెడలే వరకు. దైవదూతలు అతని కొరకు ఇలా దీవిస్తారు: అల్లాహ్ ఇతన్ని క్షమించు, ఇతన్ని కరుణించు"**. (ముస్లిం 649, బుఖారీ 176). ఒక మనిషి కొరకు దైవదూతలు దుఆ చేస్తున్నారంటే అల్లాహ్ అతని గురించి చేస్తున్న వారి దుఆలను తప్పకుండా అంగీకరిస్తాడు. (అష్షర్హుల్ ముమ్తిల్ లి షేఖ్ ఇబ్ను ఉసైమీన్ 3వ సంపుటి).

**(ఇ) పాపాల మన్నింపు, స్థానాల రెట్టింపు:**

عَنْ أَبِي هُرَيرَةَ أَنَّ رَسُولَ الله ﷺ قَالَ: ( **أَلاَ أَدُلُّكُم عَلَى مَا يَمْحُو اللهُ بِهِ الْخَطَايَا ، وَيَرْفَعُ بِهِ الدَّرجَاتِ** ؟) قَالُوا: بَلَى يَا رَسُولَ الله قَالَ: ( **إِسْبَاغُ الْوُضُوءِ عَلَى الْمَكَارِهِ ، وَكَثْرَةُ الْخُطَا إِلَى الْمَسَاجِد ، وَانتِظَارُ الصَّلاَةِ بَعدَ الصَّلاَةِ، فَذَلِكُمُ الرِّبَاط** ).

అబూహురైర ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త మహనీయులు ﷺ ఇలా అడిగారు: **"పరమ ప్రభువైన అల్లాహ్ ఏ విషయాల ఆధారంగా అపరాధాలను మన్నిస్తాడో, స్థాయిని ఉన్నతం చేస్తాడో నేను మీకు తెలుపనా?"** దానికి సహచరులు 'దైవప్రవక్తా తప్పక సెలవీయండి' అని బదులిచ్చారు. అప్పుడాయన ఇలా బోధించారు: "**(1) వాతావరణం, పరిస్థితులూ అననుకూలంగా ఉన్నప్పటికీ వుజూ పూర్తిగా చెయ్యటం. (2) మస్జిద్ వైపునకు అధికంగా అడుగులు వెయ్యడం. (3) ఒక నమాజ్ తరువాత మరో నమాజ్ కొరకు నిరీక్షించడం - ఇది రిబాత్ తో సమానం**". (ముస్లిం 587). (రిబాత్ భావం పేజి నం. 15లో చూడండి).

## *12 - ఖుర్ఆన్ పారాయణం మరియు జిక్ర్ (అల్లాహ్ స్మరణ)లో నిమగ్నులై యుండుట:*

మస్జిద్‌లో త్వరగా వచ్చిన వ్యక్తి అల్లాహ్ సాన్నిధ్యం పొందుటకు ఎన్నో రకాల ఆరాధనలు పాటించ గలుగుతాడు. ఉదా: జిక్ర్, ఖుర్ఆన్ పారాయణం మరియు అల్లాహ్ వరాల పట్ల యోచించటం, ఇహలోకం, దానికి సంబంధించిన ఆలోచనల నుండి దూరం ఉండటం. దీని వల్ల మనుసును నమాజులోనే నిలిపి, వినయ వినమ్రత పాటించే అవకాశం ఉండును. అదే వెనక వచ్చే వ్యక్తి (పై లాభాలను నోచుకోలేడు) అతను నమాజు చేసినా అతని మనస్సు ఐహిక విషయాల్లో ఇరుక్కొని ఉంటుంది, నమాజులో లీనమై నమ్రత పాటించకపోవచ్చు. అతని శరీరం మస్జిదులో, నమాజులో ఉన్నా అతని అంతర్యం నమాజులో ఉండకపోవచ్చు.

ముస్లిం సోదరా! నీ పరలోక సేవింగ్ అకౌంట్ పెరుగుదలకై నీవు నమాజు కొరకు నిరీక్షిస్తున్నంత సమయంలో కొన్ని స్వర్ణవకాశాలు ఉదాహరణగా చూపిస్తున్నాను. వాటిపై శ్రద్ధ వహించు:

| **(అ) దివ్య ఖుర్ఆన్ పారాయణం** | | |
|---|---|---|
| **పారాయణ పరిమాణం** | **ఫలితం** | **విధానం** |
| 1-ప్రతి నమాజు యొక్క అజాన్ మరియు ఇఖామతుల మధ్యలో 5పేజిల పారాయణం. ఇలా ప్రతి రోజు 25 పేజిలవుతాయి. | 24 రోజుల్లో మొత్తం ఖుర్ఆన్ యొక్క పారాయణం అవుతుంది. | ఖుర్ఆన్ పేజిలు 604<br>25 పేజిలు × 24 రోజులు = 600 |
| 2- నమాజుకై నిరీక్షిస్తూ ప్రతి రోజు ఒక్క పారా. | 30 రోజుల్లో పూర్తి ఖుర్ఆన్ పారాయణం | ఖుర్ఆన్ పారాలు 30. నెల రోజులు 30.<br>30 పారాలు ÷ 30 రోజులు = రోజుకు 1 పార |
| 3- నమాజు కొరకు నిరీక్షిస్తూ ప్రతి రోజు 3 ఆయతులు కంఠస్తం చేయుట. | ఇన్షా అల్లాహ్ 8 సంవత్సరాల్లో పూర్తి ఖుర్ఆన్ కంఠస్తం. | అనుభవ పూర్వకమైన విషయం. |
| 4- నమాజు కొరకు నిరీక్షి- స్తున్న వ్యవధిలో ప్రతి రోజు 1 ¼ పేజి కంఠస్తం | సుమారు పదహారు మాసాల్లో పూర్తి ఖుర్ఆన్ కంఠస్తం అవుతుంది. ఇన్షాఅల్లాహ్! | 604÷1¼పేజి=483.2 రోజులు<br>483.2÷30రోజులు= 16 నెలల 10 రోజులు |
| 5- నమాజు కొరకు నిరీక్షి- స్తున్న వ్యవధిలో ప్రతి రోజు రెండు పేజిలు | సుమారు పది మాసాల్లో పూర్తి ఖుర్ఆన్ కంఠస్తం ఇన్షాఅల్లాహ్ | 604÷2= 302 రోజులు=పది నెలలు. |
| 6- మూడు సార్లు సూరె ఇఖ్లాస్ పారాయణం | పూర్తి ఖుర్ఆన్ పారాయణం చేసినంత పుణ్యం | అబూ సఈద్ ఖుద్రీ ఉల్లేఖించారు:"**మీలో ఎవరైనా ఒక రాత్రిలో** |
| **మూడోవంతు ఖుర్ఆన్ చదవలేడా?** అని ప్రవక్త ﷺ ప్రశ్నించారు. ఇది వారికి కష్టంగా ఏర్పడి 'ఎవరు చదవగలుగుతారు ప్రవక్తా? అని చెప్పారు, అప్పుడు ప్రవక్త "**అల్లాహుల్ వాహిదుస్సమద్** (సూరె ఇఖ్లాస్) **మూడోవంతు ఖుర్ఆన్ కు సమానం**" అని చెప్పారు. (బుఖారి: ఫజా-ఇలుల్ ఖుర్ఆన్/ ఫజ్లు ఖుల్ హువల్లాహు అహద్ 4628. ముస్లిం 1344). | | |
| 7- నాలుగు సార్లు సూర ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్. | పూర్తి ఖుర్ఆన్ చదివినంత పుణ్యం. | ప్రవక్త ఉపదేశించారని ఇబ్ను ఉమర్ |
| ఉల్లేఖించారు: "**సూర ఖుల్ హువల్లాహు అహద్ మూడోవంతు ఖుర్ఆన్ మరియు సూర ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్ నాలుగోవంతు ఖుర్ఆన్ కు సమానం**". (తబ్రానీ ఔసత్ 1/66. 186. సహీహ లిల్ అల్బానీ 2/132). | | |
| 8- ఒక్క సారి సూర ముల్క్ పారాయణం | పాపాల మన్నింపు | ప్రవక్త ﷺ ఉపదేశించారని అబూ హురైర ఉల్లేఖించారు: "**ఖుర్ఆనులో 30 ఆయతుల ఒక సూర ఉంది. (దానిని చదివిన వారి** |
| **పట్ల) అది సిఫారసు చేస్తే దాని సిఫారసు అంగీకరింపబడుతుంది. అది తబారకల్లజీ బియదిహిల్ ముల్క్ (సూర ముల్క్)**. (తిర్మిజి: ఫజాఇలుల్ ఖుర్ఆన్/ ఫజ్లు సూరతిల్ ముల్క్. 2816). | | |

ఇప్పటికీ మనము పుణ్యాల వనంలోనే ఉన్నాము. నాతో పాటు మీరు సయితం ఖుర్ఆన్ పారాయణం యొక్క ఈ గొప్ప ఘనతపై శ్రద్ధ వహించండి.

عن عَبْدِ الله بْنِ مَسْعُودٍ يَقُولُ: قَالَ رَسُولُ الله ﷺ: (مَنْ قَرَأَ حَرْفًا مِنْ كِتَابِ الله فَلَهُ بِهِ حَسَنَةٌ وَالْحَسَنَةُ بِعَشْرِ أَمْثَالِهَا لَا أَقُولُ الم حَرْفٌ وَلَكِنْ أَلِفٌ حَرْفٌ وَلَامٌ حَرْفٌ وَمِيمٌ حَرْفٌ).

అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ ఉల్లేఖించారు ప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారు: **"దివ్యగ్రంథంలోని ఒక అక్షరం చదివినవానికి ఒక పుణ్యం, ఆ ఒక పుణ్యం పది రెట్లు ఎక్కువగా లభించును. అలిఫ్, లామ్, మీమ్ ను ఒక అక్షరం అనడం లేదు. అలిఫ్ ఒక అక్షరం, లాం ఒక అక్షరం, మీమ్ ఒక అక్షరం.** (తిర్మిజి 2835).

ఖుర్ఆనులోని అతి చిన్న సూరా ద్వారా దీని ఉదాహరణ చూడండి:

సూర కౌసర్ యొక్క అక్షరాలు 42.

ఒక పుణ్యం పది రెట్లు ఉంటుంది. ఇలా 42x10=420 అవుతాయి.

ఖుర్ఆనులోని అతి చిన్న సూరా కౌసర్ యొక్క ఘనతను గ్రహించు, ఇక నమాజు కొరకు నిరీక్షిస్తూ ఉన్న సమయంలో నీవు చాలా పేజీలు చదివినప్పుడు నీకు ఎన్ని పుణ్యాలు లభిస్తాయో యోచించు?

**(ఆ) అజ్కార్ (అల్లాహ్ స్మరణం)**

| జిక్ర్ | ఘనత/ పుణ్యం | నిదర్శనం |
|---|---|---|
| 1- 100 సార్లు **సుబ్ హానల్లాహ్** | 1000 పుణ్యాలు లేదా 1000 పాపాల మన్నింపు | సాద్ తెలిపారు: మేము ప్రవక్త ﷺ సన్నిధిలో ఉండగా ఆయన ఇలా ప్రశ్నించారు: ప్రతి రోజు వెయ్యి పుణ్యాలు సంపా దించడం మీలోనెవరితోనైనా కాని పనియా? అచ్చట కూర్చున్నవారిలో ఒకరన్నారు: మాలో ఎవడైనా వెయ్యి పుణ్యాలు ఎలా సంపాదించగల డు? దానికి ప్రవక్త ﷺ ఇలా సమాధానమిచ్చారు: **"100 సార్లు సుబ్ హానల్లాహ్ చదవాలి. దానికి బదులు అతనికి వెయ్యి పుణ్యాలు లిఖించబడతాయి, లేదా వెయ్యి పాపాలు మన్నించబడతాయి"**. (ముస్లిం 2698.) |
| 2- లా ఇలాహ ఇల్ల ల్లాహు వహ్ దహూ లా షరీక లహూ ల హుల్ ముల్కు వల హుల్ హందు వహు వ అలా కుల్లి షైఇన్ కదీర్. 100 సార్లు. | పది బానిసలను విడుదల చేసినంత పుణ్యం + 100 పుణ్యాలు + 100 పాపాల మన్నింపు + షైతాన్ నుండి రక్షణ. | ప్రవక్త ﷺ ఉపదేశించారని అబూ హురైరా ఉల్లేఖిం చారు: **"ఎవరైతే ఒక రోజులో 100 సార్లు "లా ఇలాహ ఇల్ల ల్లాహు వహ్దహూ లా షరీ క లహూ లహుల్ ముల్కు వ లహుల్ హందు వహువ అలా కుల్లి షైఇన్ కదీర్" పఠిస్తాడో,అతనికి పది బానిసల్ని విడుదల చేసిన పుణ్యం ప్రాప్తమవుతుంది. 100 పుణ్యాలు లిఖించబడతాయి. 100 పాపాలు మన్నించబడతాయి. అతనికి సాయంకాలం వరకు షైతాన్ నుండి రక్షణ ఉంటుంది. ఈ వచనాలను వందకు పైగా పఠించేవాడి ఆచరణ తప్ప మరెవరి ఆచరణా ఇతని ఆచరణ కంటే శ్రేష్ఠమైనది కాదు.** (బుఖారీ 6403. ముస్లిం 2691.) |
| 3- లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్ | స్వర్గ కోశాల్లో ఒకటి | ప్రవక్త ﷺ ఇలా ఉప దేశించారని అబూ మూసా అష్అరీ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: స్వర్గ కోశాల్లోని ఒక కోశం గురించి నీకు తెలుపనా? అని. తప్పక తెలుపండి ప్రవక్తా! అని నేను విన్నవించు కున్నాను. అప్పుడు చెప్పారు: **"లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్"**. (బుఖారీ 6409, ముస్లిం 2704.) |
| 4- సుబ్ హా నల్లాహిల్ అజీం వ బి హందిహి | ఒక్క ఖర్జూ రపు చెట్టు స్వర్గంలో నాట బడు తుంది | ప్రవక్త ﷺ ఆదేశం: **"ఎవరు సుబ్ హానల్లా హిల్ అజీం వ బిహందిహీ" అంటారో వారి కొరకు స్వర్గంలో ఒక ఖర్జూరపు చెట్టు నాట బడుతుంది** (తిర్మిజి 3464.) |
| 5- విశ్వాసులైన స్త్రీ పురు షుల మన్నింపు కొరకు అల్లాహ్ ను కోరడం | ప్రతి విశ్వాస స్త్రీ పురుషునికి బదు లుగా ఒక పుణ్యం | ప్రవక్త ﷺ ఇలా ఆదే శించారు: **"ఎవరు విశ్వాస స్త్రీ పురుషుల మన్నింపు కొరకు అల్లాహ్ ను వేడుకుంటారో వారికి ప్రతి విశ్వాస స్త్రీ పురుషునికి బదులు ఒక పుణ్యం లభిస్తుంది.** (తబ్రానీ, సహీహుల్ జామి 6026.) |

ఒక ముస్లిం ముఖ్యంగా నమాజు కొరకు నిరీక్షిస్తున్న వ్యక్తి ఈ అమూల్యమైన సమయాన్ని ఈ శ్రేష్ఠ స్థలం (మస్జిద్)లో పై అజ్కార్ చదవడంలో గడపడాన్ని అదృష్టంగా భావించాలి. తద్వారా అనేక పుణ్యాలు లభించవచ్చు.

## 13 - *పంక్తులు సక్రమంగా ఉంచుట:*

నమాజు చేయుటకు పంక్తులను సరి చేసుకొనుట విధిగా ఉంది. దీని ఘనతలు చాలా ఉన్నాయి.

**(అ) మనసుల మరియు ఉద్దేశాల ఐక్యత:**

عَنِ النُّعْمَانِ بْنِ بَشِيرٍ يَقُولُ: قَالَ النَّبِيُّ ﷺ: (لَتُسَوُّنَّ صُفُوفَكُمْ أَوْ لَيُخَالِفَنَّ اللهُ بَيْنَ وُجُوهِكُمْ).

నౌమాన్ బిన్ బషీర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆదేశించారు: "**మీరు మీ పంక్తులను సక్రమంగా ఉంచుకోండి. అలా చేయకపోతే అల్లాహ్ మీ ముఖాలను పరస్పరం వ్యతిరేకంగా మార్చివేస్తాడు**". (బుఖారి 717, ముస్లిం 436).

ఇమాం నవవీ ఇలా చెప్పారు: 'మీ మధ్య విరోధ ద్వేషాలను నాటుతాడు. మీ హృదయాలను పరస్పరం వ్యతిరేకంగా మార్చివేస్తాడు'.

ఇక పంక్తులను సరి చేయకపోవడం ఎంత పాపమో, ప్రవక్త సంప్ర దాయానికి విరుద్ధమో తెలియనిది కాదు.

**(ఆ) పంక్తులను సక్రమంగా ఉంచడం నమాజు పరిపూర్ణతలో ఒక భాగం:**

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: (سَوُّوا صُفُوفَكُمْ فَإِنَّ تَسْوِيَةَ الصُّفُوفِ مِنْ إِقَامَةِ الصَّلَاةِ).

ప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారని అనస్ ఉల్లేఖించారు: "**మీ పంక్తులను తిన్నగా, సక్రమంగా ఉంచండి. పంక్తులను సక్రమంగా ఉంచడం నమాజు పరిపూర్ణతలో ఒక భాగం**". (బుఖారీ 723, ముస్లిం 433).

పంక్తులను సక్రమంగా ఉంచడం నమాజు విధుల్లో ఒకటి. నమాజు విధిని విడనాడినవాడు పాపాత్ముడవుతాడు.

**(ఇ) షైతాన్ని ఇరకాటంలో పడవేయటం:**

عَن عَبدِ اللهِ بْنِ عُمَرَ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: (أَقِيمُوا الصُّفُوفَ وَحَاذُوا بَيْنَ الْمَنَاكِبِ وَسُدُّوا الْخَلَلَ وَلِينُوا بِأَيْدِي إِخْوَانِكُمْ وَلَا تَذَرُوا فُرُجَاتٍ لِلشَّيْطَانِ...).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారని అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖించారు: "**పంక్తులను సరిచేసు కోండి, పరస్పరం భుజాలను కలపండి, సంధులను మూసివేయండి, మీ సోదరుల కొరకు మీ చేతులను మృదువుగా చేసుకోండి, షైతాన్ కొరకు సందులను వదలకండి**". (అబూ దావూద్ 666).

**(ఈ) పంక్తులను కలిపి ఉంచిన వారితో అల్లాహ్ కలిసి ఉంటాడు:**

عَن عَبدِ اللهِ بْنِ عُمَرَ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: (...وَمَنْ وَصَلَ صَفًّا وَصَلَهُ اللهُ وَمَنْ قَطَعَ صَفًّا قَطَعَهُ اللهُ).

ప్రవక్త ﷺ ఉపదేశించారని అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఉల్లేఖించారు: "..... **పంక్తులను కలిపి ఉంచినవారితో అల్లాహ్ కలిసి ఉంటాడు. పంక్తు లను తెంచేవారితో అల్లాహ్ కలిసి ఉండడు**". (అబూ దావూద్ 666).

## నమాజులోని మొదటి నిధి సారాంశం (నమాజు కొరకు సంసిద్ధత)

| కర్మ | ఫలితం |
|---|---|
| 1- వుజూ | 1) అల్లాహ్ యొక్క ప్రేమ<br>2) వుజూ నీళ్ళతో పాపాల తొలగింపు<br>3) ప్రళయదినాన వుజూ అవయవాలు ప్రకాశించటం<br>4) పాపాల తుడిచిపేత మరియు ఉన్నత స్థానం<br>5) పాపాల మన్నింపు మరియు స్వర్గ ప్రవేశం |
| 2- వుజూ తర్వాత దుఆ | (1) స్వర్గపు ఎనిమిది ద్వారాల్లో ఇష్టమున్న ద్వారము గుండా ప్రవేశించే స్వేచ్ఛ<br>(2) తోలుకాగితంలో పేరు వ్రాయబడి దానిపై ముద్ర వేయబడుతుంది. అది ప్రళయకాలం వరకు తీయబడదు |
| 3- మిస్వాక్ | నోటి శుభ్రత, అల్లాహ్ సంతుష్టి |

| | |
|---|---|
| 4) నమాజు కొరకు శీఘ్రముగా వెళ్ళుట | 1) గొప్ప ఘనత, శుభము మరియు మేలు<br>2) ఏలాంటి నీడ లభించని ప్రళయదినాన అల్లాహ్ నీడలో ఆశ్రయం (మస్జిద్లో మనసు నిలిపినతనికి)<br>3)ప్రతి అడుగుకు బదులు సంవత్సరపు ఉపవాసాలు మరియు తహజ్జుద్ పుణ్యం( జుమా) |
| 5- అజాన్ జవాబు | స్వర్గ ప్రవేశం |
| 6- అజాన్ తర్వాత దుఆ | 1) పాపాల ప్రక్షాళనం. 2) ప్రళయదినాన ప్రవక్త సిఫారసు |
| 7- నమాజు కొరకు నడచి వెళ్ళటం | 1) స్వర్గంలో ఆతిథ్యం. 2) పాపాల తుడిచివేత, ఉన్నత స్థానం. 3) గొప్ప పుణ్యం<br>4) ప్రళయదినాన పూర్తి కాంతి. 5) పాపాల తుడిచివేత. 6) ప్రతి అడుగుపై ఒక సదకా |
| 8- మొదటి పంక్తి, కుడి పంక్తి | 1) దైవతూతల పోలిక 2) మంచితనం. 3) అల్లాహ్, ఆయన దూతల దీవెనలు<br>4) వెనక ఉండేవారికివ్వబడిన శాపం నుండి దూరం |
| 9- సున్నతె ముఅక్కద | 1) స్వర్గంలో ఒక గృహం. 2) అస్ర్ కు ముందు నాలుగు రకాతుల పై అల్లాహ్ కరుణ |
| 10- అజాన్, ఇఖామత్ మధ్యలో దుఆ | దుఆ అంగీకరించబడుతుంది |
| 11- నమాజుకై వేచి ఉండటం | 1) నమాజు ఘనతకు సమానం. 2) అల్లాహ్ దూతల ఇస్తిగ్ఫార్<br>3- పాపాల మన్నింపు, ఉన్నత స్థానం |
| 12- ఖుర్ఆన్ పారాయణం మరియు అజ్ కార్ | 1) సంపూర్ణ ఖుర్ఆన్ పారాయణం. 2) ఖుర్ఆన్ కంఠస్తం 3) గొప్ప పుణ్యాలు<br>1) వెయ్యి పుణ్యాలు, వెయ్యి పాపాల మన్నింపు. 2) పది బానిసల విడుదల పుణ్యం + 100 పుణ్యాలు + 100 పాపాల మన్నింపు + షైతాన్ నుండి రక్షణ.<br>3) స్వర్గ కోశాల్లో ఒకటి. 4) స్వర్గంలో ఒక చెట్టు |
| 13- పంక్తులను తీర్చిదిద్దటం | 1) మనసుల మరియు ఉద్దేశాల ఐక్యత. 2) నమాజు పరిపూర్ణత<br>3) షైతాన్ని ఇరకాటంలో పడవేయటం. 4) పంక్తులను కలిపేవారితో అల్లాహ్ కలిసి ఉంటాడు |

## రెండవ నిధి (నిక్షేపం)
## నమాజు చేయటం

నమాజును నిర్ణీత పద్ధతిలో నెరవేరుస్తూ మనం ఈ అమూల్యమైన నిధిని పొందవచ్చు. దీనికి అర్హులయ్యే మార్గం క్రింది విధంగా ఉంది:

### 1 - *నమాజు ఘనత:*

సామాన్యంగా నమాజు ఘనత చాలా ఉంది. దానితో పాటు ప్రత్యేక నమాజులకు ప్రత్యేక ఘనతలు కూడా ఉన్నాయి. ఉదా: ఫజ్ర్ నమాజు ఘనత, అస్ర్ నమాజు ఘనత, ఇషా నమాజు ఘనత...... దిగువ దీనినే సంక్షిప్తంగా తెలుపుతున్నాము.

- **నమాజుల సామాన్య ఘనత:**

దివ్య ఖుర్ఆన్ మరియు ప్రవక్త హదీసుల ద్వారా నమాజు నిక్షేపాలు స్పష్టమై ఉన్నాయి, వాటిని అదృష్టంగా భావించడం, వాటిని సక్రమంగా నెరవేర్చే పూర్తి ప్రయత్నం చేయడం ద్వారా మన పుణ్యాల బ్యాలెన్సును పెంచుకోవచ్చు.

**(అ) ఉన్నత స్థానాలు, తప్పుల మన్నింపు, శ్రేష్ఠమైన ఆహారం**

﴿ ٱلَّذِينَ يُقِيمُونَ ٱلصَّلَوٰةَ وَمِمَّا رَزَقۡنَٰهُمۡ يُنفِقُونَ ۝٣ أُوْلَٰٓئِكَ هُمُ ٱلۡمُؤۡمِنُونَ حَقّٗاۚ لَّهُمۡ دَرَجَٰتٌ عِندَ رَبِّهِمۡ وَمَغۡفِرَةٞ وَرِزۡقٞ كَرِيمٞ ۝٤ ﴾
(الأنفال 3-4)

**{ఎవరు నమాజును స్థాపిస్తారో, వారికి మేమిచ్చిన దాని నుండి (మా మార్గంలో) ఖర్చు పెడతారో అటువంటి వారే నిజమైన విశ్వాసులు. వారి కొరకు వారి ప్రభువు వద్ద ఉన్నత స్థానాలు ఉన్నాయి. తప్పులకు మన్నింపు ఉంది. శ్రేష్ఠమైన ఆహారం ఉంది}**. (అన్ఫాల్ 8: 3,4).

﴿ وَأۡمُرۡ أَهۡلَكَ بِٱلصَّلَوٰةِ وَٱصۡطَبِرۡ عَلَيۡهَاۖ لَا نَسۡـَٔلُكَ رِزۡقٗاۖ نَّحۡنُ نَرۡزُقُكَۗ وَٱلۡعَٰقِبَةُ لِلتَّقۡوَىٰ ۝١٣٢ ﴾ (طه 132)

**{నీ కుటుంబ సభ్యులను నమాజు చెయ్యండి అని ఆజ్ఞాపించు. స్వయంగా నీవు కూడా దానిని పాటించు. మేము నీ నుండి ఉపాధినేమీ కోరడం లేదు. ఉపాధిని మేమే నీకు ఇస్తూ ఉన్నాము. చివరకు మేలు జరిగేది భయభక్తులకే}**. (తాహా 20: 132).

**(ఆ) తప్పుల ప్రక్షాళనం, పాపాల తుడిచివేత**

﴿ وَأَقِمِ ٱلصَّلَوٰةَ طَرَفَيِ ٱلنَّهَارِ وَزُلَفًا مِّنَ ٱلَّيۡلِۚ إِنَّ ٱلۡحَسَنَٰتِ يُذۡهِبۡنَ ٱلسَّيِّـَٔاتِۚ ذَٰلِكَ ذِكۡرَىٰ لِلذَّٰكِرِينَ ﴾ (هود 114)

**{నమాజును స్థాపించు, పగటి యొక్క సరిహద్దు సమయాలలోనూ, కొంత రాత్రి గడచిన తరువాతనూ, వాస్తవానికి సత్కార్యాలు దుష్కా ర్యాలను దూరం చేస్తాయి. హితవుగోరే వారికి ఇది ఒక హితబోధ}.** (హూద్ 11: 114).

عَنْ أَبِي هُرَيْرَةَ أَنَّ رَسُولَ الله ﷺ قَالَ: (أَرَأَيْتُمْ لَوْ أَنَّ نَهَرًا بِبَابِ أَحَدِكُمْ يَغْتَسِلُ مِنْهُ كُلَّ يَوْمٍ خَمْسَ مَرَّاتٍ هَلْ يَبْقَى مِنْ دَرَنِهِ شَيْءٌ؟) قَالُوا لَا يَبْقَى مِنْ دَرَنِهِ شَيْءٌ قَالَ: (فَذَلِكَ مَثَلُ الصَّلَوَاتِ الْخَمْسِ يَمْحُو اللهُ بِهِنَّ الْخَطَايَا).

ఒక సారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ సహచరుల ముందు ఇలా ప్రశ్న వేశారు: "**మీలో ఒక వ్యక్తి ఇంటి ముందు ఒక కాలువ ప్రవహిస్తూ ఉండి, అతనా కాలువలో ప్రతి రోజు అయిదు సార్లు స్నానం చేస్తూ ఉంటే, ఇక అతని శరీరం మీద మలినం ఉంటుందా?** 'అతని శరీరం మీద ఎలాంటి మలినం మిగిలి ఉండదు' అని వారు చెప్పారు, అప్పుడు ప్రవక్త ఇలా బోధించారు: "**ఐదు పేళలా నమాజు చేయడం కూడా అంతే. వీటి ద్వారా అల్లాహ్ (ఐదు నమాజులను పాటించే దాసుని) పాపాలను తుడిచివేస్తాడు.** (బుఖారీ 528, ముస్లిం 667).

عَنْ أَبِي هُرَيْرَةَ أَنَّ رَسُولَ الله ﷺ كَانَ يَقُولُ: (الصَّلَوَاتُ الْخَمْسُ وَالْجُمعَةُ إِلَى الْجُمعَةِ وَرَمَضَانُ إِلَى رَمَضَانَ مُكَفِّرَاتٌ مَا بَيْنَهُنَّ إِذَا اجْتَنَبَ الْكَبَائِرَ).

**"ఐదు పూటలా చేసే నమాజులు, ఒక జుమా నుండి మరో జుమా వరకు, రమజాను నుండి మరో రమజాను వరకు ఆ మధ్యలో జరిగిన పాపాలకు అవి పరిహారం అవుతాయి. అయితే పెద్ద పాపాల నుండి దూరంగా ఉండుట తప్పనిసరి."** అని ప్రవక్త ﷺ చెప్పారని అబూ హురైరా ఉల్లేఖించారు. (ముస్లిం 233).

**(ఇ) కారుణ్యం**

﴿ وَأَقِيمُواْ ٱلصَّلَوٰةَ وَءَاتُواْ ٱلزَّكَوٰةَ وَأَطِيعُواْ ٱلرَّسُولَ لَعَلَّكُمۡ تُرۡحَمُونَ ﴾
(النور 56)

**{నమాజును స్థాపించండి, జకాత్ ఇవ్వండి, అల్లాహ్ ప్రవక్తకు విధేయు లుగా ఉండండి. అప్పుడు మీరు కరుణింపబడుతారని ఆశించవచ్చు}**. (నూర్ 24: 56).

**(ఈ) జన్నతుల్ ఫిర్ దౌస్ లో ప్రవేశం**

﴿ وَٱلَّذِينَ هُمۡ عَلَىٰ صَلَوَٰتِهِمۡ يُحَافِظُونَ ۞ أُوْلَٰٓئِكَ هُمُ ٱلۡوَٰرِثُونَ ۞ ٱلَّذِينَ يَرِثُونَ ٱلۡفِرۡدَوۡسَ هُمۡ فِيهَا خَٰلِدُونَ ﴾ (المؤمنون 11-9)

**{వారు తమ నమాజులను శ్రద్ధగా కాపాడుకునే వారు, వారే స్వర్గాన్ని వరసత్వంగా పొందేవారు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు}**. (మూమినూన్ 23: 9-11).

﴿ وَٱلَّذِينَ هُمۡ عَلَىٰ صَلَاتِهِمۡ يُحَافِظُونَ ۞ أُوْلَٰٓئِكَ فِي جَنَّٰتٖ مُّكۡرَمُونَ ﴾ (المعارج 34-35)

**{తమ నమాజును కాపాడుకునేవారు, ఇలాంటి వారే సగౌరవంగా స్వర్గవనాలలో ఉంటారు}**. (మఆరిజ్ 70: 34,35).

**(ఉ) కాంతి (నూర్)**

عَنْ أَبِي مَالِكٍ الْأَشْعَرِيِّ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (... وَالصَّلَاةُ نُورٌ وَالصَّدَقَةُ بُرْهَانٌ وَالصَّبْرُ ضِيَاءٌ وَالْقُرْآنُ حُجَّةٌ لَكَ أَوْ عَلَيْكَ كُلُّ النَّاسِ يَغْدُو فَبَايِعٌ نَفْسَهُ فَمُعْتِقُهَا أَوْ مُوبِقُهَا).

ప్రవక్త ﷺ ఉపదేశించారని అబూ మాలిక్ హారిస్ బిన్ ఆసిం అల్ అష్అరీ ఉల్లేఖించారు: "**నమాజు నూర్, సదకా నిదర్శనం, సహనం ప్రకాశం మరియు ఖుర్ఆన్ నీకు అనుకూలంగా లేక ప్రతికూలంగా సాక్షి. ప్రతి మానవుడు ఉదయం లేచి తన ఆత్మను విక్రయిస్తాడు, అయితే అల్లాహ్ దాన్ని (శిక్ష నుండి విముక్తి కలిగిస్తాడు) లేదా (కారుణ్యానికి దూరముంచి) నష్టపరుస్తాడు.** (ముస్లిం 223).

నమాజు సామాన్యంగా ఒక నూర్ గనక ఇది భక్తిపరులకు కంటి చలువ కూడాను. ఇదే విషయం ప్రవక్త ﷺ ఇలా చెప్పారు: "**నమాజు నా కళ్ళకు చల్లదనంగా చేయబడింది**". (నిసాయి 3940, ముస్నద్ అహ్మద్ 3/285).

❖ ప్రత్యేక నమాజుల ఘనత

**1 - *ఫజ్ర్, అస్ర్ నమాజుల ఘనత***

**(అ) పగలు దూతలు, రాత్రి దూతలు అందులో హాజరవుతారు**

﴿وَقُرۡءَانَ ٱلۡفَجۡرِۖ إِنَّ قُرۡءَانَ ٱلۡفَجۡرِ كَانَ مَشۡهُودٗا ۝٧٨﴾ (الإسراء 78)

**{ప్రాతఃకాలంలో ఖుర్ఆన్ పారాయణం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించు. ఎందుకంటే ప్రాతఃకాలపు ఖుర్ఆన్ పారాయణం సాక్ష్యంగా ఉంటుంది}**. (బనీ ఇస్రాఈల్ 17: 78). ఖుర్ఆను వ్యాఖ్యానకర్తలు దీని వ్యాఖ్యానం ఇలా చెప్పారు: 'ప్రాతఃకాలపు ఖుర్ఆన్ పారాయణం' అంటే ఫజ్ర్ నమాజులోని పారాయణం, అందులో పగటి మరియు రాత్రి పూట దైవదూతలు హాజరవుతారు, దానికి వారు సాక్ష్యంగా ఉంటారు. (బుఖారి 649, ముస్లిం 649).

عَنْ أَبِي هُرَيْرَةَ أَنَّ رَسُولَ الله ﷺ قَالَ: (يَتَعَاقَبُونَ فِيكُمْ مَلَائِكَةٌ بِاللَّيْلِ وَمَلَائِكَةٌ بِالنَّهَارِ وَيَجْتَمِعُونَ فِي صَلَاةِ الْفَجْرِ وَصَلَاةِ الْعَصْرِ ثُمَّ يَعْرُجُ الَّذِينَ بَاتُوا فِيكُمْ فَيَسْأَلُهُمْ وَهُوَ أَعْلَمُ بِهِمْ كَيْفَ تَرَكْتُمْ عِبَادِي فَيَقُولُونَ تَرَكْنَاهُمْ وَهُمْ يُصَلُّونَ وَأَتَيْنَاهُمْ وَهُمْ يُصَلُّونَ).

**"మీ దగ్గరకు రాత్రి దైవదూతలు, పగటి దైవదూతలు ఒకరి వెనుక మరొకరు వస్తారు. ఈ రెండు బృందాలు ఫజ్ర్, అస్ర్, నమాజులలో మాత్రం కలుస్తారు. రాత్రంతా మీతోపాటు గడిపిన దైవదూతలు తిరిగి ఆకాశానికి వెళ్ళినప్పుడు -ఇదంతా మీ ప్రభువు గుర్తెరిగి ఉంటాడు- అయినా వారినుద్దేశించి "మీరు నా దాసులను ఏ స్థితిలో వదలిపెట్టి వచ్చారని" అడుగుతాడు. దానికి దైవదూతలు మేము వారి దగ్గర్నుంచి బయలుదేరేటప్పుడు వారు నమాజు చేస్తుండటం కనిపించింది. అంతకు ముందు మేము వారి దగ్గరకు చేరుకున్నప్పుడు కూడా వారిని నమాజు స్థితిలో చూశాము"** అని సమాధానమిస్తారు అని ప్రవక్త ﷺ తెలుపుతుండగా నేను విన్నానని అబూహురైరా ఉల్లేఖించారు. (బుఖారీ 555, ముస్లిం 632).

**(ఆ) స్వర్గ ప్రవేశం**

عَنْ أَبِي مُوسَى ﷺ أَنَّ رَسُولَ الله ﷺ قَالَ: (مَنْ صَلَّى الْبَرْدَيْنِ دَخَلَ الْجَنَّةَ).

ప్రవక్త ﷺ ఇలా ఆదేశించారని అబూ మూసా ఉల్లేఖించారు: **"రెండు చల్లని వేళల్లోని నమాజు పాటించేవారు స్వర్గంలో చేరుతారు"**. (బుఖారీ 574, ముస్లిం 635). చల్లని వేళలంటే ఫజ్ర్ మరియు అస్ర్.

**(ఇ) నరక ప్రవేశం నుండి దూరం**

عَن عُمَارَةَ بْنِ رُؤَيْبَةَ قَالَ: سَمِعْتُ رَسُولَ الله ﷺ يَقُولُ: (لَنْ يَلِجَ النَّارَ أَحَدٌ صَلَّى قَبْلَ طُلُوعِ الشَّمْسِ وَقَبْلَ غُرُوبِهَا)

ప్రవక్త సెలవియ్యగా నేను విన్నానని అబూ జుహైర్ ఉమార బిన్ రుఐబ ఉల్లేఖించారు: **"సూర్యోదయానికి ముందు మరియు సూర్యాస్తమయానికి ముందు గల నమాజులను పాటించినతను నరకంలో ప్రవేశించడు"**. (ముస్లిం 634). అంటే ఫజ్ర్, అస్ర్.

**(ఈ) అల్లాహ్ రక్షణలో**

عَنْ جُنْدُبِ بْنِ سُفْيَانَ الْبَجَلِيِّ عَنِ النَّبِيِّ ﷺ أَنَّهُ قَالَ: (مَنْ صَلَّى صَلَاةَ الصُّبْحِ فَهُوَ فِي ذِمَّةِ الله عَزَّ وَجَلَّ فَانْظُرْ يَا ابْنَ آدَمَ لَا يَطْلُبَنَّكَ اللهُ مِنْ ذِمَّتِهِ بِشَيْءٍ)

ప్రవక్త ﷺ ఇలా ఉపదేశించారని జుందుబ్ బిన్ సుఫ్యాన్ ఉల్లేఖించారు: **"ఫజ్ర్ నమాజు చదివినవారు అల్లాహ్ రక్షణలో ఉంటారు. అయితే ఓ మానవుడా! అల్లాహ్ తన రక్షణలో ఉంచిన దాని గురించి నిన్ను మందలించకుండా ఉండటానికి జాగ్రత్తగా ఉండు"**. (ముస్నద్ అహ్మద్ 4/313, ముస్లిం 657).

**(ఉ) అల్లాహ్ దర్శనం**

عَنْ جَرِيرٍ قَالَ: كُنَّا جُلُوسًا عِنْدَ النَّبِيِّ ﷺ إِذْ نَظَرَ إِلَى الْقَمَرِ لَيْلَةَ الْبَدْرِ قَالَ: (إِنَّكُمْ سَتَرَوْنَ رَبَّكُمْ كَمَا تَرَوْنَ هَذَا الْقَمَرَ لَا تُضَامُونَ فِي رُؤْيَتِهِ فَإِنْ اسْتَطَعْتُمْ أَنْ لَا تُغْلَبُوا عَلَى صَلَاةٍ قَبْلَ طُلُوعِ الشَّمْسِ وَصَلَاةٍ قَبْلَ غُرُوبِهَا فَافْعَلُوا).

జరీర్ బిన్ అబ్దుల్లాహ్ ఉల్లేఖించారు: మేము ఒకసారి దైవప్రవక్త ﷺ వద్ద కూర్చొని ఉండగా ప్రవక్త ﷺ పున్నమి చంద్రుడ్ని చూసి మాతో ఇలా అన్నారు: **"ఇప్పుడు మీరు చంద్రుడ్ని ఎలా స్పష్టంగా చూస్తున్నారో అదే విధంగా త్వరలోనే మీరు (ప్రళయదినాన) మీ ప్రభువుని చూస్తారు. ఆయన్ని దర్శించడంలో మీ ముందు ఎలాంటి అడ్డంకి ఉండదు. అందువల్ల మీరు సూర్యోదయానికి పూర్వం చేయవ లసిన (ఫజ్ర్) నమాజును, సూర్యాస్తమయానికి పూర్వం చేయవలసిన (అస్ర్) నమాజును చేయడంలో వీలయినంత వరకు మీ ముందు ఎలాంటి ఆటంకం ఏర్పడ కుండా ఉండేలా కృషి చేయండి (అశ్రద్ధ, అలసత్వాలకు ఏ మాత్రం తావీయకండి)"**. (బుఖారీ 7434, ముస్లిం 633).

**(ఊ) ఇషా మరియు ఫజ్ర్ నమాజుల ఘనత**

عَنْ عُثْمَان بْن عَفَّان قَالَ: سَمِعْتُ رَسُولَ الله ﷺ يَقُولُ: (مَنْ صَلَّى الْعِشَاءَ فِي جَمَاعَةٍ فَكَأَنَّمَا قَامَ نِصْفَ اللَّيْلِ وَمَنْ صَلَّى الصُّبْحَ فِي جَمَاعَةٍ فَكَأَنَّمَا صَلَّى اللَّيْلَ كُلَّهُ)

నేను ప్రవక్త ﷺ చెప్పగా విన్నానని ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ ఉల్లేఖించారు: "**ఎవరైతే ఇషా నమాజ్ సామూహికంగా పాటించారో వారికి అర్ధ రాత్రి తహజ్జుద్ చేసినంత పుణ్యం, మరెవరైతే ఫజ్ర్ నమాజ్ సామూహికంగా చేశారో వారికి రాత్రంతా తహజ్జుద్ చేసినంత పుణ్యం లభిస్తుంది**". (ముస్లిం 656).

**2 -*సామూహిక నమాజు ఘనత:***

నమాజు సామూహికంగా చదవడంలో చాలా పుణ్యముంది. ఈ ఆచరణ ప్రవక్త ﷺ ద్వారా రుజువైనది. మీరు సయితం ఈ హదీసుపై శ్రద్ధ వహించండి:

عَنِ بنِ عُمَرَ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: (صَلاَةُ الْـجَمَاعَةِ أَفْضَلُ مِنْ صَلاَةِ الْفَذِّ بِسَبْعٍ وَعِشْرِينَ دَرجَة).

ప్రవక్త ﷺ ఇలా శుభవార్తిచ్చినట్లు అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఉల్లేఖించారు: "**వ్యక్తిగతంగా చేసే నమాజుకన్నా సామూహికంగా చేసే నమాజు ఇరవై ఏడు రెట్లు శ్రేష్ఠమైనది**". (బుఖారీ 645, ముస్లిం 650). ఒక పుణ్యం పది రెట్లు ఎక్కువగా లభిస్తుంది గనక సామూహిక నమాజు పుణ్యం 27×10=270 ఉంటుంది.

**3 - *ఖుషూఅ్ (అణకువ, వినమ్రుత):***

***ఖుషూఅ్*** నమాజుకు ప్రాణం లాంటిది, పుణ్యాల రెట్టింపు దానిపై ఆధారపడియుంది. దానికి సంబంధించిన కొన్ని లాభాలను క్రింద పేర్కొంటున్నాము గమనించండి:

**(అ) సాఫల్యం (జన్నతుల్ ఫిర్దౌసులో ప్రవేశ సాఫల్యం, నరకం నుండి విముక్తి)**

﴿ قَدْ أَفْلَحَ ٱلْمُؤْمِنُونَ ۝١ ٱلَّذِينَ هُمْ فِي صَلَاتِهِمْ خَٰشِعُونَ ۝٢ وَٱلَّذِينَ هُمْ عَنِ ٱللَّغْوِ مُعْرِضُونَ ۝٣ ﴾ إلى قوله تعالى ﴿ أُوْلَٰٓئِكَ هُمُ ٱلْوَٰرِثُونَ ۝١٠ ٱلَّذِينَ يَرِثُونَ ٱلْفِرْدَوْسَ هُمْ فِيهَا خَٰلِدُونَ ۝١١ ﴾ (المؤمنون 1-3، 10-11)

**{నిశ్చయంగా సాఫల్యం పొందే విశ్వాసులు తమ నమాజులో వినమ్రతను పాటిస్తారు, వ్యర్థ విషయాల జోలికి పోరు. ...... వారే స్వర్గాన్ని వారసత్వంగా పొందేవారు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు}**. (మూమినూన్ 23: 1-3, 9-11).

**(ఆ) అల్లాహ్ ప్రేమ**

﴿ وَيَدْعُونَنَا رَغَبًا وَرَهَبًا ۖ وَكَانُوا۟ لَنَا خَٰشِعِينَ ۝٩٠ ﴾ (الأنبياء 90)

**{ప్రేమతోనూ, భయంతోనూ మమ్మల్ని ప్రార్థించేవారు, మా సమక్షంలో వినమ్రులై ఉండేవారు}**. (అంబియా 21: 90).

ఈ ఆయతులో 'వినమ్రత' విశ్వాసులైన అల్లాహ్ దాసుల ప్రశంస నీయమైన గుణముగా పేర్కొనబడింది, అయితే ఈ వినమ్రత గుణం గలవారు అల్లాహ్ ప్రియులని అట్లే తెలుస్తుంది.

**(ఇ) ప్రళయదినాన అల్లాహ్ తన నీడలో ఆశ్రయమిస్తాడు**

عَنْ أَبِي هُرَيرَةَ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: (سَبْعةٌ يُظِلُّهُمُ الله فِي ظِلّه يومَ لاَ ظِلَّ إلاّ ظِلُّه) وَذَكَرَ رَجُلاً : (وَرَجُلٌ ذَكَرَ الله خَالِيًا فَفَاضَتْ عَيناه).

ప్రవక్త ﷺ తెలిపారని అబూ హురైరా ఉల్లేఖించారు: "**అల్లాహ్ యొక్క అర్ష్ (సింహాసన) నీడ తప్ప మరెలాంటి నీడా లభించని (ప్రళయ)దినాన అల్లాహ్ ఏడు గుణాలవారిని తన నీడ పట్టున ఆశ్రయమిస్తాడు. వారిలో ఒకడు: ఏకాంతములో అల్లాహ్‌ను తలచుకొని కంట తడి పెట్టే వ్యక్తి**". (బుఖారీ 660, ముస్లిం 1031).

ఈ హదీసు నిదర్శనంగా ఎలా నిలిచిదంటే, నమాజులో ఖుషూఅ్ పాటించు వ్యక్తి ఇతర సందర్భాల కంటే ఏకాంతములో ఉన్నప్పుడు ఎక్కువ కంటి తడపెడతాడు. ఇలా ఆ ఎడుగురిలో ఒకడు కావడానికి అర్హుడవుతాడు.

**(ఈ) ఖుషూఅ్ నమాజు పుణ్యాలను పెంచుతుంది.**

عن عَمَّارِ بْنِ يَاسِرٍ قَالَ: سَمِعْتُ رَسُولَ الله ﷺ يَقُولُ: (إِنَّ الْعَبْدَ لَيُصَلِّي الصَّلَاةَ مَا يُكْتَبُ لَهُ مِنهَا إِلَّا عُشْرُهَا تُسْعُهَا ثُمُنُهَا سُبُعُهَا سُدُسُهَا خُمُسُهَا رُبُعُهَا ثُلُثُهَا نِصْفُهَا).

ప్రవక్త ﷺ చెప్పగా నేను విన్నానని అమ్మార్ బిన్ యాసిర్ ﷺ ఉల్లేఖించారు: **"ఒక దాసుడు నమాజు చేస్తాడు కాని అతనికి తన నమాజు యొక్క పదవ వంతు లేక తొమ్మిదవ లేదా ఎనిమిదవ లేదా ఏడవ లేదా ఆరవ లేదా ఐదవ లేదా నాల్గవ లేదా మూడవ లేదా సగం పుణ్యము మాత్రమే వ్రాయబడుతుంది"**. (ముస్నద్ అహ్మద్ 4/321 అబూ దావూద్ 796, ఇబ్ను హిబ్బాన్ ఇది సహీ అని ధృవీక రించారు). (దీని భావమేమిటంటే ఎవరిలో ఖుషూఅ్ ఎంత ఎక్కువ ఉంటుందో అంతే ఎక్కువ పుణ్యాలు వారికి లభిస్తాయి).

### (ఉ) పాపాల మన్నింపు మరియు గొప్ప ప్రతిఫలం

అల్లాహ్ ఆదేశం,

﴿ وَٱلْخَٰشِعِينَ وَٱلْخَٰشِعَٰتِ﴾ ..... ﴿ أَعَدَّ ٱللَّهُ لَهُم مَّغْفِرَةً وَأَجْرًا عَظِيمًا ﴾

**{వినమ్రత పాటించే పురుషులు మరియు స్త్రీలు}... {అల్లాహ్ వారి కొరకు క్షమాభిక్షను, గొప్ప ప్రతిఫలాన్ని సిద్ధపరచి ఉంచాడు}.** (అహ్ జాబ్ 33: 35).

### 4 -*సనా:*

నమాజు ఆరంభములో సూరె ఫాతిహాకు ముందు తక్బీరె తహ్రీమ తర్వాత అనేక దుఆలున్నాయి. వాటిలో ఈ దుఆను నేను తెలుపు తున్నాను. **"అల్లాహు అక్బరు కబీరా, వల్ హందులిల్లాహి కసీరా, వ సుబ్ హాల్లాహి బుక్రతౌ, వఅసీలా"**. దీని ఉద్దేశం దీని గొప్ప ఘనతను చాటడమే తప్ప ఈ ఒక్క దుఆయే అని తెలపడం కాదు. ఆ ఘనత ఏమిటి? దాన్ని చదివిన వారి కొరకు ఆకాశ తలుపులు తెరువబడుతాయి.

عَنْ ابْنِ عُمَرَ قَالَ: بَيْنَمَا نَحْنُ نُصَلِّي مَعَ رَسُولِ الله ﷺ إِذْ قَالَ رَجُلٌ مِنْ الْقَوْمِ: اللهُ أَكْبَرُ كَبِيرًا وَالْحَمْدُ لله كَثِيرًا وَسُبْحَانَ الله بُكْرَةً وَأَصِيلًا فَقَالَ رَسُولُ الله ﷺ: (مَن الْقَائِلُ كَلِمَةَ كَذَا وَكَذَا) قَالَ رَجُلٌ مِنْ الْقَوْمِ أَنَا يَا رَسُولَ الله قَالَ: (عَجِبْتُ لَهَا فُتِحَتْ لَهَا أَبْوَابُ السَّمَاءِ).

ఇబ్ను ఉమర్ తెలిపారు: మేము ప్రవక్త ﷺ తో నమాజు చేస్తున్న సందర్భంలో ఒక వ్యక్తి **"అల్లాహు అక్బరు కబీరా, వల్ హందులిల్లాహి కసీరా, వ సుబ్ హాల్లాహి బుక్రతౌ, వఅసీలా"** అని పలికాడు, (నమాజు ముగించిన తర్వాత) **"ఈ పదాలు పలికిన వారెవరు?"** అని ప్రవక్త ﷺ అడిగారు. నేనే ఓ ప్రవక్తా! అని అతను చెప్పగా, **"నేను ఆశ్చర్య పోయాను. ఆ పదాల వల్ల ఆకాశ తలుపులు తెరువబడ్డాయి"** అని ప్రవక్త ﷺ తెలిపారు. ఇబ్ను ఉమర్ ఇలా చెప్పారు: నేను ఈ విషయం ప్రవక్తతో విన్నప్పటి నుండి వాటిని పలకడం మానలేదు. (ముస్లిం 601).

### 5 -*సూరె ఫాతిహా పారాయణం:*

### (అ) ఖుర్ఆనులోని గొప్ప సూరా

నీవు నమాజులో సూరె ఫాతిహా చదువుతున్నప్పుడు ఖుర్ఆను లోని ఒక గొప్ప సూర చదివినవానివవుతావు. నాతో పాటు నీవు కూడా ఈ హదీసుపై శ్రద్ధ వహించు:

عَنْ أَبِي سَعِيدِ بْنِ الْمُعَلَّى قَالَ: كُنْتُ أُصَلِّي فِي الْمَسْجِدِ فَدَعَانِي رَسُولُ الله ﷺ فَلَمْ أُجِبْهُ فَقُلْتُ: يَا رَسُولَ الله إِنِّي كُنْتُ أُصَلِّي فَقَالَ: (أَلَمْ يَقُلِ اللهُ ﴿ٱسْتَجِيبُواْ لِلَّهِ وَلِلرَّسُولِ إِذَا دَعَاكُمْ لِمَا يُحْيِيكُمْ ﴾) ثُمَّ قَالَ لِي لَأُعَلِّمَنَّكَ سُورَةً هِيَ أَعْظَمُ السُّوَرِ فِي الْقُرْآنِ قَبْلَ أَنْ تَخْرُجَ مِنَ الْمَسْجِدِ ثُمَّ أَخَذَ بِيَدِي فَلَمَّا أَرَادَ أَنْ يَخْرُجَ قُلْتُ لَهُ أَلَمْ تَقُلْ لَأُعَلِّمَنَّكَ سُورَةً هِيَ أَعْظَمُ سُورَةٍ فِي الْقُرْآنِ قَالَ: (الْحَمْدُ لله رَبِّ الْعَالَمِينَ هِيَ السَّبْعُ الْمَثَانِي وَالْقُرْآنُ الْعَظِيمُ الَّذِي أُوتِيتُهُ).

అబూ సఈద్ బిన్ ముఅల్లా తెలిపారు: నేను మస్జిదులో నమాజు చేస్తుండగా ప్రవక్త ﷺ నన్ను పిలిచారు, వెంటనే నేను హాజరు కాలేకపోయాను, కొంత సేపయ్యాక హాజరయి, 'ప్రవక్తా! నేను నమాజు చేస్తుంటిని' అని విన్నవించుకోగా, **{అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త పిలుపుకు జవాబు పలకండి}** అని అల్లాహ్ ఆదేశం తెలియదా? అని మందలించి, **"నీవు మస్జిద్ నుండి బైటికి వెళ్ళక ముందే నేను నీకు ఒక సూరా నేర్పుతాను, అది ఖుర్ఆనులోని ఒక గొప్ప సూరా"** అని చెప్పారు. నా చేతిని పట్టుకున్నారు. ఇక ఎప్పుడైతే మస్జిద్ నుండి మేము బైటికి వెళ్ళబోయామో, అప్పుడు నేను 'ప్రవక్తా! ఖుర్ఆనులోని ఒక గొప్ప సూరా గురించి తెలుపుతానన్నారు కదా' అని గుర్తు చేశాను. అప్పుడాయన ఇలా చెప్పారు: **"అది ఏడు ఆయతులు గల సూరా, మాటిమాటికి పఠింపదగినది మరియు గొప్ప ఖుర్ఆను నాకు ఇవ్వబడినది"**. (బుఖారీ 4474).

**(ఆ) ఇది సనా (అల్లాహ్ స్తోత్రం) మరియు దుఆ**

ఫాతిహా సూరా పారాయణం అల్లాహ్ మరియు ఆయన దాసుని మధ్యలో రెండు భాగాలుగా విభజించబడింది. మొదటి భాగంలో అల్లాహ్ స్తోత్రం, ఆయన మహత్తు, గొప్పతనం ఉంది. రెండవ భాగంలో దాసుని అర్థింపు మరియు దుఆ ఉంది.

عَنْ أَبِي هُرَيْرَةَ قَالَ: سَمِعْتُ رَسُولَ الله ﷺ يَقُولُ: قَالَ اللهُ تَعَالَى: (قَسَمْتُ الصَّلَاةَ بَيْنِي وَبَيْنَ عَبْدِي نِصْفَيْنِ وَلِعَبْدِي مَا سَأَلَ فَإِذَا قَالَ الْعَبْدُ ﴿الْحَمْدُ لله رَبِّ الْعَالَمِينَ﴾ قَالَ اللهُ تَعَالَى: حَمِدَنِي عَبْدِي، وَإِذَا قَالَ: ﴿الرَّحْمَنِ الرَّحِيمِ﴾ قَالَ اللهُ تَعَالَى: أَثْنَى عَلَيَّ عَبْدِي، وَإِذَا قَالَ: ﴿مَالِكِ يَوْمِ الدِّينِ﴾ قَالَ: مَجَّدَنِي عَبْدِي، وَقَالَ: فَإِذَا قَالَ: ﴿إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ﴾ قَالَ: هَذَا بَيْنِي وَبَيْنَ عَبْدِي وَلِعَبْدِي مَا سَأَلَ، فَإِذَا قَالَ ﴿اهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ﴾ قَالَ هَذَا لِعَبْدِي وَلِعَبْدِي مَا سَأَلَ).

అబూ హురైరా ఉల్లేఖించారు: అల్లాహ్ ఇలా తెలిపాడని ప్రవక్త ﷺ చెప్పారు: **"నమాజు (సూరె ఫాతిహా)ను నేను నా మధ్య మరియు నా దాసుని మధ్య రెండు భాగాలుగా జేశాను. నా దాసుడు అర్థించినది అతనికి ప్రాప్తమవుతుంది. అతడు {అల్ హందులిల్లాహి రబ్బిల్ ఆల మీన్} అన్నప్పుడు, నా దాసుడు నన్ను స్తుతించాడు అని అల్లాహ్ అంటాడు. అతడు {అర్రహ్మానిర్రహీం} అన్నప్పుడు, నా దాసుడు నన్ను ప్రశంసించాడు అని అల్లాహ్ అంటాడు. అతడు {మాలికి యౌమిద్దీన్} అన్నప్పుడు, నా దాసుడు నా గొప్పతనాన్ని చాటాడు అని అల్లాహ్ అంటాడు. అతడు {ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తఈన్} అన్న ప్పుడు, ఇది నా మధ్య మరియు నా దాసుని మధ్య ఉన్న సంబంధం, ఇక నా దాసుడు ఏది అడిగినా అతనికి ప్రాప్తమవుతుంది. అతడు {ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీం, సిరాతల్లజీన అన్అమ్ త అలైహిం గైరిల్ మగ్ జూబి అలైహిం వలజ్జాల్లీన్} అన్నప్పుడు, ఇది నా దాసుడు అడిగింది, అతడు కోరినది అతనకి ప్రాప్తమవుతుంది అని అల్లాహ్ అంటాడు"**. (ముస్లిం 395). మరిన్ని ఘనతలకై పేజి 69 చూడండి**

**6 -*ఆమీన్ పలకడం:***

నమాజీ సోదరా! శుభవార్త!! ఎవరి ఆమీన్ అల్లాహ్ దూతల ఆమీన్ తో కలిసిపోవునో అతని పూర్వ పాపాలు క్షమించబడతాయి.

عَنْ أَبِي هُرَيْرَةَ أَنَّ رَسُولَ الله ﷺ قَالَ: (إِذَا قَالَ الْإِمَامُ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ فَقُولُوا آمِينَ فَإِنَّهُ مَنْ وَافَقَ قَوْلُهُ قَوْلَ الْـمَلَائِكَةِ غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ)

ప్రవక్త ﷺ ఉపదేశించారని అబూ హురైరా ఉల్లేఖించారు: **"(నమాజులో) ఇమాం గైరిల్ మగ్జూబి అలైహిం వలజ్జాల్లీన్ అని అన్నప్పుడు మీరంతా ఆమీన్ అని చెప్పండి, మీరు చెప్పే ఆమీన్ అల్లాహ్ దూతలు చెప్పే ఆమీన్‌కు అనుగుణంగా ఉంటే ఆమీన్ చెప్పే వ్యక్తి పాపాలు క్షమించబడతాయి"**. (బుఖారీ 782, ముస్లిం 410).

عَنْ أَبِي هُرَيْرَةَ أَنَّ رَسُولَ الله ﷺ قَالَ: (إِذَا قَالَ أَحَدُكُمْ آمِينَ وَقَالَتْ الْـمَلَائِكَةُ فِي السَّمَاءِ آمِينَ فَوَافَقَتْ إِحْدَاهُمَا الْأُخْرَى غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ).

ప్రవక్త ﷺ ఉపదేశించారని అబూ హురైరా ఉల్లేఖించారు: **"మీలో ఎవరైనా ఆమీన్ అని పలకగా, ఆకాశంలో దైవదూతలు కూడా ఆమీన్ అన్నప్పుడు ఇలా ఇవి రెండు కలిసిపోతాయి. తద్వారా ఆమీన్ అన్న వ్యక్తి పాపాలు క్షమించబడతాయి"**. (బుఖారీ 781).

**7 -*రుకూ:***

రుకూ కు సంబంధించిన లాభాల్లో పాపాల ప్రక్షాళన ఒకటి.

عَنْ اِبْنِ عُمَرَ قَالَ : سَمِعْت رَسُولَ الله ﷺ يَقُولُ : (إِنَّ الْعَبْدَ إِذَا قَامَ يُصَلِّي أُتِيَ بِذُنُوبِهِ فَجُعِلَتْ عَلَى رَأْسِهِ وَعَاتِقِهِ فَكُلَّمَا رَكَعَ وَسَجَدَ تَسَاقَطَتْ عَنْه)

ప్రవక్త ﷺ ఉపదేశించారని ఇబ్ను ఉమర్ ఉల్లేఖించారు: **"మనిషి నమాజు కొరకు లేచినప్పుడు అతని పాపాలు అతని తల మరియు భుజాలపై వేయబడతాయి, అతను రుకూ, సజ్దాలు చేసినపుడల్లా అవి రాలిపోతాయి"**. (బైహఖీ 3/10, సహీహుల్ జామిఅ 1671).

**8 -*రుకూ నుండి నిలబడిన తర్వాత దుఆలు:***

రుకూ తర్వాత దుఆల ఘనత గొప్పది, పుణ్యం పెద్దది.

### (అ) ఎవరి 'అల్లాహుమ్మ రబ్బనా లకల్ హందు / రబ్బనా వలకల్ హంద్' పలుకులు దైవదూతల పలుకులతో కలిసిపోవునో అతని పాపాలు క్షమించబడును

عَنْ أَبِي هُرَيْرَةَ أَنَّ رَسُولَ الله ﷺ قَالَ: (إِذَا قَالَ الْإِمَامُ سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ

فَقُولُوا اللَّهُمَّ رَبَّنَا لَكَ الْحَمْدُ فَإِنَّهُ مَنْ وَافَقَ قَوْلُهُ قَوْلَ الْمَلَائِكَةِ غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ).

ప్రవక్త ﷺ ఉపదేశించారని అబూ హురైరా ఉల్లేఖించారు: **"ఇమాం నమాజులో 'సమిఅల్లాహు లిమన్ హమిదహ్' అన్నపుడు మీరు 'అల్లాహుమ్మ రబ్బనా లకల్ హంద్' అనండి, ఎవరి ఈ మాట అల్లాహ్ దూతల మాటకు అనుగుణంగా ఉంటుందో అతని పూర్వ పాపాలు క్షమించబడతాయి".** (బుఖారీ 796, ముస్లిం 409). మరో ఉల్లేఖనంలో **'రబ్బనా వలకల్ హంద్' అనండి** అని ఉంది.

### (ఆ) 'రబ్బనా వ లకల్ హందు హందన్ కసీరన్ తయ్యిబన్ ముబారకన్ ఫీహ్' పదాలను వ్రాయడానికి అల్లాహ్ దూతలు ఒకరిని మించి ఒకరు ముందుకు వెళ్తుంటారు.

రిఫాఅ బిన్ రాఫిఅ్ అజ్జుర్ఖీ తెలిపారు: ప్రవక్త వెనక మేము నమాజు చేస్తూ ఉన్నాము, రుకూ నుండి తల లేపుతూ ప్రవక్త **'సమిఅల్లాహు లిమన్ హమిదహ్'** అన్నారు, వెనక ఒక మనిషి 'రబ్బనా వలకల్ హందు హందన్ కసీరన్ తయ్యిబన్ ముబారకన్ ఫీహ్' అని అన్నాడు, ప్రవక్త నమాజు ముగించాక, **"నమాజులో ఈ పదాలు పలికినవారెవరు?"** అని అడిగారు. 'నేను' అని ఆ మనిషి అన్నాడు, అప్పుడు ప్రవక్త ﷺ చెప్పారు: **"నేను ముప్పై (30) కి పైగా అల్లాహ్ దూతలను చూశాను, ప్రతి ఒక్కరు తానే ముందుగా ఈ పదాలను వ్రాయాలని ఆరాట పడుతున్నాడు".** (బుఖారీ 799).

**9 - *సజ్దాలు:***

సజ్దా నమాజులోని అతి గొప్ప భాగం, అందులో అల్లాహ్ కొరకు నమ్రత, సమర్పణ సంపూర్ణ రీతిలో పాటించబడుతుంది. అందుకే అనేక పుణ్యాలు, ఉత్తమ ఫలితాలు సజ్దా విషయంలో చెప్పబడ్డాయి. ఈ గొప్ప పుణ్యాన్ని గమనించండి.

### (అ) సాఫల్యం (నరకం నుండి రక్షణ, స్వర్గ ప్రవేశ సఫలత)

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱرۡكَعُواْ وَٱسۡجُدُواْ وَٱعۡبُدُواْ رَبَّكُمۡ وَٱفۡعَلُواْ ٱلۡخَيۡرَ لَعَلَّكُمۡ تُفۡلِحُونَ ۩ ﴿٧٧﴾ ﴾ (الحج 77)

అల్లాహ్ ఆదేశం: **{విశ్వాసులారా! రుకూ చేయండి, సజ్దా చేయండి, మీ ప్రభువుకు దాస్యం చేయండి, మంచి పనులు చేయండి, దీని ద్వారానే మీకు సాఫల్య భాగ్యం లభించవచ్చును}**. (హజ్ 22: 77).

**{లఅల్లకుం తుఫ్లిహూన్}** వ్యాఖ్యానంలో అబూ బక్ర్ అల్ జజాయిరీ ఇలా చెప్పారు: 'అంటే నరకం నుండి రక్షణ పొంది స్వర్గ ప్రవేశ ప్రాప్తమే గొప్ప సాఫల్యం'. (ఐసరుత్తఫాసీర్ లికలామిల్ అలియ్యిల్ కదీర్).

### (ఆ) ప్రళయదినాన అల్లాహ్ దయానుగ్రహాలు, ఆయన సంతోషం మరియు కాంతి లభిస్తాయి

﴿ مُّحَمَّدٞ رَّسُولُ ٱللَّهِۚ وَٱلَّذِينَ مَعَهُۥٓ أَشِدَّآءُ عَلَى ٱلۡكُفَّارِ رُحَمَآءُ بَيۡنَهُمۡۖ تَرَىٰهُمۡ رُكَّعٗا سُجَّدٗا يَبۡتَغُونَ فَضۡلٗا مِّنَ ٱللَّهِ وَرِضۡوَٰنٗاۖ سِيمَاهُمۡ فِي وُجُوهِهِم مِّنۡ أَثَرِ ٱلسُّجُودِ ﴾ (الفتح 29)

**{ముహమ్మద్ అల్లాహ్ ప్రవక్త, ఆయన వెంట ఉన్నవారు అవిశ్వాసుల పట్ల కఠినులుగా ఉంటారు, పరస్పరం కరుణామయులుగా ఉంటారు. నీవు వారిని చూసినప్పుడు, వారు రుకూ సజ్దాలలో, అల్లాహ్ అనుగ్రహాన్నీ ఆయన ప్రసన్నతనూ అర్థించటంలో నిమగ్నులై ఉండటం కనిపిస్తుంది. సజ్దాల సూచనలు వారి ముఖాలపై ఉంటాయి. వాటి వల్ల వారు ప్రత్యేకంగా గుర్తించ బడతారు}**. (ఫత్ హ్ 48: 29).

**{సజ్దాల సూచనలు వారి ముఖాలపై ఉంటాయి}** యొక్క వ్యాఖ్యానం లో సఅ్దీ రహిమహుల్లాహ్ ఇలా చెప్పారు: 'అధికంగా మరియు మంచిరీతిలో చేసిన దాస్యం (ఇబాదత్) ప్రభావం వారి ముఖాలపై పడింది. చివరికి వారి నమాజుల వల్ల వారి బాహ్యం మెరిసినట్లు వారి ఆంతర్యం సయితం కాంతివంతమైంది. (తైసీరుల్ కరీమిర్రహ్మాన్ ఫీ తఫ్సీరి కలామిల్ మన్నాన్)

### (ఇ) స్థానం రెట్టింపు, పాపం మన్నింపు

فَقَالَ النَّبِي : (عَلَيْكَ بِكَثْرَةِ السُّجُودِ لله فَإِنَّكَ لَا تَسْجُدُ لله سَجْدَةً إِلَّا رَفَعَكَ اللهُ بِهَا دَرَجَةً وَحَطَّ عَنْكَ بِهَا خَطِيئَةً).

ప్రవక్త ﷺ ఇలా ఉపదేశించారు: "**నీవు ఎక్కువగా సజ్దాలు చేయి, నీవు సజ్దా చేసినపుడల్లా నీ ప్రతి సజ్దాకు బదులుగా అల్లాహ్ నీ కొరకు ఒక స్థానం పెంచుతాడు, పాపం మన్నిస్తాడు**". (ముస్లిం 488).

### (ఈ) ప్రవక్త సామీప్యం

రబీఅ బిన్ కఅబ్ ఉల్లేఖించారు: నేను వుజూ నీళ్ళు, మరేదైనా అవసరమున్నవి అందించుటకు ప్రవక్త ﷺ వద్దనే రాత్రి గడపేవాణ్ణి. అయితే ఒకసారి ప్రవక్త ﷺ "**అడుగు (నీకిష్టమున్నది అడుగు)**" అని అన్నారు. 'నేను స్వర్గంలో మీ సామీప్యం కోరుతున్నాను' అని అన్నాను, ఇంకేదైనా? అని ప్రవక్త అడిగాడు, 'కేవలం అది మాత్రమే' అని నేనన్నాను. అప్పుడు ప్రవక్త ﷺ చెప్పారు: "**నీ స్వప్రయోజనం కోసం నీవు అధిక సజ్దాలు (నమాజులు) చేసి నాకు సహాయపడు**". (ముస్లిం 489).

### (ఉ) దుఆ స్వీకారానికి తగిన సమయం

ప్రవక్త ﷺ ప్రబోధించారని అబూ హురైరా ఉల్లేఖించారు: "**దాసుడు తన ప్రభువుకు అతి చేరువుగా ఉండేది సజ్దా స్థితిలో, గనక అందులో ఎక్కువగా దుఆ చేయండి**". (ముస్లిం 482).

మరో ఉల్లేఖనంలో ఆయన ﷺ ఇలా చెప్పారు: "**సజ్దాలో దుఆ ఎక్కువగా చేయండి, అది స్వీకారయోగ్యమవుతుందన్న నమ్మకం ఈ స్థితిలో ఎక్కువగా ఉంటుంది**". (ముస్లిం 479).

### (ఊ) పాపాల ప్రక్షాళన

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారు: "**మనిషి నమాజు చేయుటకు లేచినప్పుడు అతని పాపాలు అతని తల మరియు భుజాలపై వేయబడతాయి, అతను రుకూ, సజ్దాలు చేసినపుడల్లా అవి రాలిపోతాయి**". (బైహఖీ 3/10, సహీహుల్ జామిఅ 1671).

### (క) సజ్దా అంగమును నరకాగ్ని కాల్చదు

ప్రవక్త ﷺ సెలవిచ్చారు: "**(మానవ శరీరములో) సజ్దా భాగాన్ని అల్లాహ్ నరకంపై నిషేధించాడు, అంటే అది దాన్ని కాల్చదు**". (బుఖారీ 806, ముస్లిం 182).

విశ్వాసులు చేసిన పాపాల్ని అల్లాహ్ క్షమించనిచో, మరియు వారి పాపాలను అధిగమించే, తుడిచివేసే పుణ్యాలు కూడా వారి వద్ద లేకున్నచో వారు వారి పాపాల పరిమాణాన్ని బట్టి అగ్నిలో శిక్షించబడతారు. అయితే సజ్దా అంగములు చాలా గౌరవనీయమైనవి గనక అగ్ని వాటిని తినదు, వాటిపై ఏలాంటి ప్రభావం పడదు. (అష్షర్హుల్ ముమ్తిఅ...., 3వ సంపుటం: షేఖ్ ఇబ్ను ఉసైమీన్)

### 10 -*మొదటి తషహ్హుద్:*

### భూమ్యాకాశాల్లో ఉన్న అల్లాహ్ దాసులకు సమానంగా పుణ్యం

మొదటి తషహ్హుద్ లో '**అస్సలాము అలైనా వ అలా ఇబాదిల్లా హిస్సాలిహీన్**' అన్న దుఆ చదువుతున్నప్పుడు గొప్ప ఘనత మనకు తెలుస్తుంది. నాతో పాటు మీరూ గమనించండి:

అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ ఉల్లేఖించారు: నా చేయి ప్రవక్త ﷺ చేతిలో ఉండగా ఖుర్ఆను సూరాలు నేర్పినట్లు ఆయన నాకు తష హ్హుద్ దుఆ నేర్పారు. '**అత్తహియ్యాతు లిల్లాహి వస్సలవాతు వత్తయ్యి బాతు అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు వ రహ్మతుల్లాహి వ బరకాతుహు అస్సలాము అలైనా వఅలా ఇబాదిల్లాహిస్సాలిహీన్**' ఈ పదాలు మీరన్నప్పుడు భూమ్యాకాశాల్లో ఉన్న ప్రతి పుణ్య పురు షునికి ఈ దుఆ లభిస్తుంది. '**వ అష్ హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు**'. (బుఖారీ 6265, 831).

నీవు సలాం చేస్తున్నావంటే; భూమ్యాకాశాల్లో బ్రతికి ఉన్న, చని పోయిన పుణ్యపురుషులు, జిన్నాతులు మరియు అల్లాహ్ దూతలు అందరూ అన్ని రకాల లోపాలకు అతీతంగా మరియు ఆపదలకు దూరంగా ఉండాలని దుఆ చేస్తున్నావు అని అర్థం. దీని వల్ల అల్లాహ్ నీపై కరుణించి ఎవరెవరిపై నీవు సలాం చేశావో ప్రతి ఒక్కరికి బదులుగా పుణ్యం ప్రసాదిస్తాడు.

### 11 -*చివరి తషహ్హుద్:* (ప్రవక్త పై దరూద్)

ప్రవక్త సల్లల్లహు అలైహి వసల్లంపై దరూద్ చదవడంలో చాలా పుణ్యాలు, రెట్టింపు ప్రతిఫలాలున్నాయి.

### (అ) అల్లాహ్ మరియు ఆయన దూతల అనుకరణ

﴿ إِنَّ ٱللَّهَ وَمَلَٰٓئِكَتَهُۥ يُصَلُّونَ عَلَى ٱلنَّبِيِّۚ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ صَلُّواْ عَلَيْهِ وَسَلِّمُواْ تَسْلِيمًا ﴾ (الأحزاب 56)

{**అల్లాహ్ ఆయన దూతలు ప్రవక్తకై 'దరూద్'ను పంపుతారు, విశ్వాసులారా! మీరు కూడా ఆయనకై దరూద్, సలామ్ లు పంపండి**}. (అహ్ జాబ్ 33: 56).

**(ఆ) పది రెట్ల పుణ్యం**

عَنْ أَبِي هُرَيْرَةَ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: (مَنْ صَلَّى عَلَيَّ وَاحِدَةً صَلَّى اللهُ عَلَيْهِ عَشْرًا).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారని అబూ హురైరా రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: "**ఎవరు నాపై ఒక సారి దరూద్ పంపుతారో అల్లాహ్ అతనిపై పది సార్లు కరుణిస్తాడు**". (ముస్లిం 408).

**(ఇ) పది పుణ్యాలు లిఖించబడతాయి, పది పాపాలు తొలగించ బడతాయి**

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశ ప్రకారం: "**నాపై ఒక్కసారి దరూద్ పంపిన వానికి అల్లాహ్ పది పుణ్యాలు వ్రాస్తాడు**". (తిర్మిజి 485), మరో ఉల్లేఖనంలోని పదాలు ఇలా ఉన్నాయి: "**అతని పది పాపాలు తొలగిస్తాడు**". మరో హదీసు పదాలు ఇవి: "**అతని పది పాపాలు తుడిచివేస్తాడు**". (ముస్నద్ అహ్మద్ 3/102, 4/29[1]).

**12 -*సలాంకు ముందు దుఆ:***

సలాంకు ముందు దుఆ విషయంలో ఏ ఘనత లేకున్నా అది దుఆ అంగీకార శుభసందర్భమవడమే చాలు. అదెలాగంటే నమాజీ అప్పుడు తన ప్రభువు వైపునకు మరలి, ఆయనతో మొరపెట్టు కుంటాడు. అతను నమాజులోనే ఉన్నాడు గనక ఇది దుఆ అంగీకారానికి ఎంతో ఉత్తమం.

అలీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారు: "**మీలో ఎవరైనా నమాజు చేస్తున్నప్పుడు 'అత్తహియ్యాతు లిల్లాహి...' చదవాలి, దాని పిదప తనకిష్టమున్న దాన్ని అర్థించుకోవాలి**'', మరో ఉల్లేఖనంలో ఉంది "**ఇంకేదైనా దుఆ ఎంచుకోవాలి**". (బుఖారి, ముస్లిం).

అబూ ఉమామ ఉల్లేఖనం ప్రకారం: ప్రవక్త ﷺ ను ఎవరో అడిగారు, 'ఏ దుఆ ఎక్కువ వినబడుతుంది' అని. దానికి ప్రవక్త ﷺ ఇలా చెప్పారు: "**మధ్య రాత్రిలో మరియు ఫర్జ్ నమాజుల చివరి భాగంలో**". (తిర్మిజి 3499). హదీసులో అరబీ పదం 'దుబురుస్సలవాత్' అని ఉంది, అయితే సామాన్యంగా దీని భావం నమాజు చివరి భాగం, అంటే సలాంకు ముందు అని. అయితే ఒకప్పుడు నమాజు తర్వాత అని కూడా చెప్పబడుతుంది.

## ✍ నమాజులోని రెండవ నిధి సారాంశం

| కర్మ | ఫలితం |
|---|---|
| 1- నమాజు ఘనత | 1) ఉన్నత స్థానాలు, పాపాల మన్నింపు, ఉత్తమ ఉపాధి. 2) తప్పుల ప్రక్షాళనం, పాపాల తుడిచివేత. 3) కారుణ్యం, 4) జన్నతుల్ ఫిర్ దౌస్ లో ప్రవేశం. 5) కాంతి, 7) స్వర్గ ప్రవేశం, (ఫజ్ర్, అస్ర్) 6) పగటి మరియు రాత్రి దూతల ఆగమనం, (ఫజ్ర్, అస్ర్). 8) నరక విముక్తి (ఫజ్ర్, అస్ర్) 9) అల్లాహ్ రక్షణ (ఫజ్ర్). 10) అల్లాహ్ దర్శనం (అస్ర్) 11) అర్ధ రాత్రి తహజ్జుద్ చేసినంత పుణ్యం (ఇషా), రాత్రంతా తహజ్జుద్ చేసినంత పుణ్యం (ఫజ్ర్). |
| 2- సామూహిక నమాజు | 270 పుణ్యాలు (27x10=270 పుణ్యాలు) |
| 3- ఖుషూఅ్ (నమాజు లో అణుకువ) | 1) స్వర్గ ప్రవేశ సాఫల్యం, నరకం నుండి రక్షణ. 2) అల్లాహ్ యొక్క ప్రేమ 3) ఏ నీడా లేని రోజు అల్లాహ్ నీడలో ఆశ్రయం. 4) నమాజు పుణ్యాల రెట్టింపు 5) పాపాల మన్నింపు, గొప్ప ప్రతిఫలం. |
| 4- సనా | ఆకాశ ద్వారాలు తెరవబడుట |
| 5- ఫాతిహా సూరా పారాయణం | 1) ఖుర్ఆనులోని గొప్ప సూరా పారాయణం 2) స్తోత్రము + దుఆ |
| 6- ఆమీన్ | పాపాల మన్నింపు |
| 7- రుకూ | పాపాలు రాలిపడుట |
| 8- రుకూ తర్వాత దుఆలు | 1) పాపాల మన్నింపు. 2) వాటిని వ్రాయటానికి అల్లాహ్ దూతలు ఎగబడతారు |

[1] 'పది స్థానాలు రెట్టింపు చేయబడతాయని' ముస్నద్ అహ్మద్ 4/29లో ఉంది.

| | |
|---|---|
| 9- సజ్దాలు | 1) సాఫల్యం. 2) స్థానం రెట్టింపు, పాపం మన్నింపు<br>3) ప్రళయదినాన అల్లాహ్ దయ, ప్రసన్నత, కాంతి<br>4) స్వర్గంలో ప్రవక్త సన్నిహితం. 5) పాపాలు రాలిపడుట.<br>6) పాపాత్ములైన విశ్వాసుల సజ్దా అంగములను నరకాగ్ని కాల్చదు. |
| 10- మొదటి తషహ్హుద్ | ఏ ఏ పుణ్యాత్ములకు నీవు సలా చేశావో వారందరి పుణ్యం |
| 11- చివరి తషహ్హుద్, ప్రవక్త పై దరూద్ | 1) అల్లాహ్ మరియు ఆయన దూతల అనుకరణ. 2) పది రెట్ల వరకు పుణ్యాలు పెరగడం<br>3) పది పుణ్యాలు లిఖించబడటం, పది పాపాలు తుడిచివేయబటడం |
| 12- సలాం కు ముందు దుఆ | అంగీకార సమయం. |

# మూడవ నిధి (నిక్షేపం)
# నమాజు తర్వాత చేయునటువంటి అజ్కార్

నమాజు తర్వాత చేయవలసిన అజ్కార్ వివిధ వాక్యాల్లో ఉన్నవి. అలాగే వాటి పుణ్యాలు కూడా వివిధ రకాలుగా ఉన్నవి. అందులో కొన్ని:

### (అ) పాపాల మన్నింపు:

అబూ హురైరా ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారు: **"ప్రతి నమాజు తర్వాత ఎవరు 33 సార్లు సుబ్ హానల్లాహ్, 33 సార్లు అల్లాహు అక్బర్, 33 సార్లు అల్ హందులిల్లాహ్, మరి లాఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హందు వహువ అలా కుల్లి షైఇన్ కదీర్ చదివి వంద పూర్తి చేస్తాడో అతని పాపాలు సముద్రపు నురుగంత ఉన్నా క్షమించబడతాయి"**. (ముస్లిం 597).

### (ఆ) అనుగ్రహం, ఉన్నత స్థానాలు మరియు భోగభాగ్యాలు + స్వర్గ ప్రవేశం + 1500 పుణ్యాలు

అబూ హురైర ఉల్లేఖించారు: (ఓ రోజు కొందరు పేద ప్రజలు ప్రవక్త ﷺ వద్దకు వచ్చి) 'ప్రవక్తా! ధనికులు తమ సిరిసంపదల మూలంగా ఉన్నత స్థానాలు అధిరోహించడానికి, శాశ్వతపు భోగభాగ్యా లు పొందడానికి మాకంటే ముందు వెళ్ళారు' అని ఫిర్యాదు చేశారు. **"అది ఎలా?"** అని ప్రవక్త ﷺ అడిగారు. వారన్నారు: 'వారు మా లాగా నమాజు చేస్తారు, మా లాగానే ధర్మ యుద్ధాలు కూడా చేస్తారు. డబ్బు ఉన్నందున వారు (అల్లాహ్ మార్గంలో) ఖర్చు పెడుతున్నారు, మా వద్ద ఆ డబ్బు లేదు. అప్పుడు ప్రవక్త ﷺ చెప్పారు: **"నేను మీకో విషయం తెలియజేయనా? మీరు దాన్ని పాటించి మిమ్మల్ని మించిపోయిన వాళ్ళతో సమానులవుతారు, మీ కంటే వెనక ఉన్న వాళ్ళతోను మించిపోతారు, మీ లాంటి ఈ పద్ధతిని అనుసరించే వాడు తప్ప మీ లాంటి ఆచరణ తెచ్చేవాడు మరొకడు ఉండడు. ఆ విషయం: ప్రతి నమాజు తర్వాత 10 సార్లు సుబ్ హానల్లాహ్, 10 సార్లు అల్ హందులిల్లాహ్, 10 సార్లు అల్లాహు అక్బర్ పలకండి"**. (బుఖారీ 6329).

ప్రవక్త ﷺ ప్రవచించారని అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ ఉల్లేఖించారు: **"రెండు గుణాలున్నాయి, వాటిని పాటించిన ముస్లిం భక్తుడు స్వర్గంలో ప్రవేశిస్తాడు. అవి తేలికైనవి, కాని వాటిని పాటించేవారు అరుదు. ప్రతి నమాజు తరువాత 10 సార్లు సుబ్ హానల్లాహ్, 10 సార్లు అల్ హందులిల్లాహ్, 10 సార్లు అల్లాహు అక్బర్ చెప్పాలి. ఇవి (ఐదు నమాజుల్లో చేస్తే) నోటి పై 150 అవుతాయి, కాని (ప్రళయదినాన) త్రాసులో 1500 అవుతాయి"**. (అబూ దావూద్ 5065, తిర్మిజి 3410, నిసాయి 1348, ఇబ్ను మాజ 926).

నోటి పై 150, దీని ఫిగర్ ఇలా ఉంటుంది:
10 సుబ్ హానల్లాహ్ + 10 అల్ హందిలిల్లాహ్ + 10 అల్లాహు అక్బర్ = 30.
30 × 5 (నమాజులు) = 150
త్రాసులో 1500 యొక్క ఫిగర్ ఇది:
150 × 10 పుణ్యాలు = 1500 పుణ్యాలు

### (ఇ) ఆయతుల్ కుర్సీ = స్వర్గ ప్రవేశం

అబూ హురైర ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త ﷺ ఆదేశించారు: **"ఎవరు ప్రతి నమాజు తర్వాత ఆయతుల్ కుర్సీ చదువుతారో వారి స్వర్గ ప్రవేశానికి మరణమే అడ్డు"**. (నిసాయి ).

**(ఈ) సున్నతె ముఅక్కద = స్వర్గంలో ఒక గృహం**

సున్నతె ముఅక్కద 12 రకాతులని గత పేజిల్లో మనం తెలుసు కున్నాము.

ప్రవక్త ﷺ చెప్పగా విని ఉమ్మె హబీబ బిన్తె సుఫ్యాన్ రజియల్లాహు అన్హా ఉల్లేఖిస్తున్నారు: "**ముస్లిం దాసుడు ప్రతి రోజు ఫర్జ్ నమాజు కాకుండా పన్నెండు రకాతుల నఫిల్ నమాజు అల్లాహ్ కొరకు చేస్తూ ఉంటే అల్లాహ్ అతని కొరకు స్వర్గంలో ఒక ఇల్లు నిర్మిస్తాడు. లేక ఒక ఇల్లు అతని కొరకు నిర్మించబడుతుంది**". (ముస్లిం 728).

## నమాజులోని మూడవ నిధి సారాంశం

| కర్మ | ఫలితం |
|---|---|
| 1- సుబ్ హానల్లాహ్, అల్ హందు లిల్లాహ్, అల్లాహు అక్బర్, లా ఇలాహ ఇల్లల్లాహ్ | పాపాల మన్నింపు + అనుగ్రహం + ఉన్నత స్థానాలు + భోగభాగ్యాలు+ స్వర్గ ప్రవేశం + 1500 పుణ్యాలు |
| 2- ఆయతుల్ కుర్సీ పఠనం | స్వర్గ ప్రవేశం |
| 3) సున్నతె ముఅక్కద | స్వర్గంలో ఒక గృహం |

* వుజూ యొక్క మరో ఘనత ముస్నద్ అహ్మదులో ఇలా ఉంది:

عَن أَبِي أُمَامَةَ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: **أَيُّمَا رَجُلٍ قَامَ إِلَى وَضُوئِهِ يُرِيدُ الصَّلَاةَ ثُمَّ غَسَلَ كَفَّيْهِ نَزَلَتْ خَطِيئَتُهُ مِنْ كَفَّيْهِ مَعَ أَوَّلِ قَطْرَةٍ فَإِذَا مَضْمَضَ وَاسْتَنْشَقَ وَاسْتَنْثَرَ نَزَلَتْ خَطِيئَتُهُ مِنْ لِسَانِهِ وَشَفَتَيْهِ مَعَ أَوَّلِ قَطْرَةٍ فَإِذَا غَسَلَ وَجْهَهُ نَزَلَتْ خَطِيئَتُهُ مِنْ سَمْعِهِ وَبَصَرِهِ مَعَ أَوَّلِ قَطْرَةٍ فَإِذَا غَسَلَ يَدَيْهِ إِلَى الْمِرْفَقَيْنِ وَرِجْلَيْهِ إِلَى الْكَعْبَيْنِ سَلِمَ مِنْ كُلِّ ذَنْبٍ هُوَ لَهُ وَمِنْ كُلِّ خَطِيئَةٍ كَهَيْئَتِهِ يَوْمَ وَلَدَتْهُ أُمُّهُ.** [مسند أحمد ٣٦/ ٦٠١]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారని అబూ ఉమామ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: "**ఏ వ్యక్తి నమాజు ఉద్దేశ్యంతో వుజూ చేస్తూ రెండు అరచేతులు కడుగుతాడో నీటి తొలి చుక్క ద్వారా అతని రెండు చేతులతో చేసిన పాపాలు తొలిగిపోవును. నోట్లు నీళ్ళు తీసుకొని పుక్కిలించి, ముక్కులో నీళ్ళు ఎక్కించి చీది శుభ్రపరచుకుంటాడో నీటి మొదటి చుక్క ద్వారా అతని నాలుక మరియు పెదవుల ద్వారా చేసిన పాపాలు తొలిగిపోతాయి. ముఖము కడిగినప్పుడు కళ్ళు మరియు చెవి ద్వారా చేసిన పాపాలు నీటి మొదటి చుక్క ద్వారా తొలిగి పోతాయి. మోచేతుల వరకు చేతులు, మోకాళ్ళ వరకు కాళ్ళు కడినగినప్పుడు సర్వ పాపాల నుండి విముక్తి పొంది తల్లి గర్భం నుండి పుట్టినప్పటి స్థితి మాదిరిగా అయిపోతాడు.** (ముస్నద్ అహ్మద్ 36/601).

** సహీ ముస్లింలో మరొక ఘనత ఇలా ఉంది.

عَنْ عَمْرِو بْنِ عَبَسَةَ قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: **فَإِنْ هُوَ قَامَ فَصَلَّى فَحَمِدَ اللهَ وَأَثْنَى عَلَيْهِ وَمَجَّدَهُ بِالَّذِي هُوَ لَهُ أَهْلٌ وَفَرَّغَ قَلْبَهُ لله إِلَّا انْصَرَفَ مِنْ خَطِيئَتِهِ كَهَيْئَتِهِ يَوْمَ وَلَدَتْهُ أُمُّهُ**

ప్రవక్త సల్లల్లాహు అలైహి వస్లలం ఉపదేశించారని అమర్ బిన్ అంబస రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: "**అతను (ముస్లిం వ్యక్తి) నమాజు చేయుటకు నిలబడి అల్లాహ్ స్తోత్రము, ప్రశంసలు పఠించి, తగిన రీతిలో ఆయన గొప్పతనాన్ని చాటుతూ, తన హృదయంలో అల్లాహ్ తప్ప మరే ధ్యానం లేకుండా ఉంచుకుంటే తన తల్లి గర్భం నుండి పుట్టినప్పటి స్థితిలో అతను పాపాల నుండి దూరమవుతాడు**". (ముస్లిం 832).

*** మస్జిద్ లో ప్రవేశిస్తూ ఎవరైనా "**అఊజు బిల్లాహిల్ అజీం వబివజ్ హిహిల్ కరీం వసుల్తానిహిల్ కదీం మినష్షైతానిర్రజీం**" చదివితే, 'ఈ రోజంతా ఇతడు నా నుండి కాపాడబడ్డాడు' అని షైతాన్ అంటాడు. (అబూదావూద్ 466, సహీహుల్ జామి 4715).